


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 13-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 04 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పోలవరం ఆంధ్రులకు వరం



**సకాలంలో పూర్తి చేస్తానని హామీ ఇస్తున్నా**

**స్పిల్‌వే నిర్మాణంతో గ్యాలరీవాక్ పూర్తి**

**కీలక ఘట్టాలన్నీ రికార్డు స్థాయిలో జరిగాయి**

**జలయజ్ఞంలో కోట్ల రూపాయల అవినీతి జరిగింది**

**ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు**

పోలవరం: పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసే బాధ్యత రావడం తన అదృష్టమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. బుధవారం పోలవరం గ్యాలరీని ప్రారంభించిన ఆయన కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో కలిసి అందులో నడిచారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఐదుకోట్ల ప్రజల కలల జలసౌధం పోలవరమని అన్నారు. ఈ ప్రాజెక్టు దక్షిణాంధ్రకు నవజీవనం, నవ్యాంధ్రప్రదేశ్‌కు జీవనాడి అని పేర్కొన్నారు.

కేంద్ర సహకరించకపోయినా పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలన్న సంకల్పంతో ముందుకెళ్తున్నాం. 2019లో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి గ్రావెటీ ద్వారా నీరిచ్చే బాధ్యత నేను తీసుకుంటా. పోలవరం కుడి కాల్వ 90 శాతం, ఎడమ కాల్వ 63 శాతం పూర్తయింది. సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని 27సార్లు ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించి పనులు పరుగులు పెట్టించాం. పోలవరం ప్రాజెక్టులో కీలక ఘట్టాలన్నీ రికార్డులు సృష్టించాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా నిర్మితమవుతున్న ప్రాజెక్టుగా పోలవరం నిలవనుంది. పోలవరం ప్రాజెక్టు సకాలంలో పూర్తి కావాలంటే ఏపీ ప్రభుత్వానికే అప్పగించాలని అప్పట్లో నీతిఆయోగ్ ఉపాధ్యక్షుడు సిఫార్సు చేశారు. అందువల్లే ఈ నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అప్పగించింది. ఈ విషయంలో నాపై కొందరు విమర్శలు చేయడం బాధ కలిగించింది. పోలవరం ప్రాజెక్టుకు అవరోధాలు కలిగించేందుకు ఎన్నో కుట్రలు జరుగుతున్నాయి. పట్టిసీమ విషయంలోనూ నాతో కొందరు సవాళ్లు చేశారు. వారి సవాళ్లను స్వీకరించి 10 నెలల్లోనే పట్టిసీమ ఎత్తిపోతలను పూర్తి చేశాం. ఈ ప్రాజెక్టుపై అప్పట్లో ప్రశంసలు కురిపించిన భాజపా నేతలు ఇప్పుడు ఆరోపణలు చేస్తుండటం విడ్డూరంగా ఉంది అని అన్నారు.

**ఇది చరిత్రాత్మకం: చంద్రబాబు**

ఆంధ్రుల కలల ప్రాజెక్టయిన పోలవరం నిర్మాణంలో బుధవారం మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. స్పిల్ వే నిర్మాణంలో భాగమైన గ్యాలరీని ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఆయన వెంట స్పీకర్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు గ్యాలరీ వాక్ చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.. ఇది చరిత్రాత్మకమైన రోజు. ఈ శుభ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నాను. పోలవరం నిర్మాణంలో పెద్ద మైలురాయిని అధిగమించాం. ప్రాజెక్టు త్వరలోనే వంద శాతం పూర్తవుతుంది. రికార్డు సమయంలో ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని అన్నారు.

పోలవరం ప్రాజెక్టును సందర్శించడం చాలా ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి తరువాయి 2లో..

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు

## ఘనంగా అంకురార్పణ



తిరుమల: శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు వైభవంగా అంకురార్పణ జరిగింది. అంకురార్పణలో భాగంగా తిరువీధుల్లో సేనాధిపతి ఉత్సవం నిర్వహించారు. శ్రీవారి సేనాధిపతి విష్వక్సేనులవారు తిరువీధుల్లో విహరిస్తూ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. నేటి సాయంత్రం 4 గంటలకు మకర లగ్నంలో ధ్వజారోహణ కార్యక్రమం జరగనుంది. నేడు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. రాత్రి 8గంటలకు తరువాయి 2లో..




## మీకు ఒక్క నిమిషం కూడా పాలించే అర్హత లేదు

**- భోగాపురం టెండర్ల రద్దుపై సీబీఐ విచారణకు ప్రభుత్వం సిద్ధమా? - ముఖ్యమంత్రి చంద్రబాబుకు కన్నా లక్ష్మీనారాయణ లేఖ**



అమరావతి: భోగాపురం విమానాశ్రయం టెండర్ల రద్దుపై సీబీఐ విచారణకు సిద్ధమా అని భాజపా రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. ప్రతి వారం ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాస్తున్న కన్నా ఈరోజు తన 11వ లేఖను విడుదల చేశారు. ఎయిర్ పోర్ట్ అథారిటి ఆఫ్ ఇండియా మొదట నిర్వహించిన టెండర్ దక్కించుకుంటే దాన్ని ఎందుకు రద్దు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ప్రైవేటు సంస్థలకు లబ్ధి చేకూర్చేందుకే మొదటి టెండర్ రద్దు చేశారని ఆరోపించారు. గత నాలుగేళ్లలో ప్రభుత్వ తరువాయి 2లో..

## కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వ్యవసాయ రంగంలో కొత్త పథకం ప్రధానమంత్రి అన్నదాత ఆయ్ సంరక్షణ అభియాన్(పీఎం ఆశ)కు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఇథనాల్ ధరను రూ.47.49 నుంచి రూ.52.43కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 2021-22 నాటికి అన్ని బ్రాడ్ గేజ్ రైలు మార్గాలను వందశాతం విద్యుదీకరించాలని నిర్ణయించింది. దేశంలో నాలుగు ఎన్ఐడీలకు తరువాయి 2లో..

## ముస్లింలపై చంద్రబాబుది కపట ప్రేమ



ముస్లిం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ..

**విశాఖలో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం**

విశాఖపట్నం : ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ముస్లింల సంక్షేమం కోసం అనేక హామీలిచ్చి వాటన్నింటినీ తుంగలో తొక్కారని వైఎస్సార్‌సీపీ అధినేత, ఏపీ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విమర్శించారు.

దేశంలో ముస్లింలకు ప్రాతినిధ్యం లేని క్యాబినెట్ ఏదైనా ఉందంటే అది కేవలం చంద్రబాబు ప్రభుత్వమేనని మండిపడ్డారు. వైఎస్ జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం విశాఖ పట్నంలోని ఆరిలోవ బీఆర్‌టీఎస్ రోడ్డులో ముస్లిం తరువాయి 2లో..







## నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

**ప్రిన్సిపాల్ సెక్రటరీ కెఎస్ జవహర్ రెడ్డి**



విశాఖపట్నం: పంచాయితీరాజ్ శాఖకు సంబంధించిన రోడ్లు, బ్రిడ్జి పనులకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాల్సిందిగా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు ఆర్ డబ్ల్యుఎస్ శాఖల ప్రిన్సిపాల్ సెక్రటరీ కెఎస్ జవహర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయితీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన (పిఎంజిఎస్‌వై) ఆంధ్రప్రదేశ్ డిజాస్టర్ రికవరీ ప్రాజెక్ట్ (ఎపిడిఆర్‌పి) నాబార్డులకు సంబంధించిన పనుల తీరు తెన్నులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 మార్చి తరువాయి 2లో..

## మట్టి వినాయకులను పూజించండి: జె.సి. వెంకటరమణారెడ్డి



విజయనగరం: పర్యావరణానికి హాని కల్గించే విగ్రహాలు వాడరాదని మట్టితో తయారుచేసే వి మాత్రమే వాడాలని జిల్లా జాయింట్‌కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం కలక్టరేట్ ఆవరణలో స్వచ్ఛంగా వినాయకచవితి ఆంధ్ర ప్రదేశ్ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

స్లాష్టర్ ఆఫ్ పారిన్‌లో జిప్సం, గంధకం మెగ్నీషియం రసాయనాలుంటాయని గుర్తుచేసింది. కాడ్మియం, పాదరసం, ఆర్సెనిక్, తగరం, కర్బన్ వల్ల జలవనరులు కలుసితమౌతున్నాయని పేర్కొంది. ఈకార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ. పి.సుదర్శనదొర, ఎఇలు ఐ.సూర్యకళ, కె.పద్యావతి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ పరీక్షలకు పంపే వస్తువుల పట్ల నిర్లక్ష్యం వద్దు: ఎస్పీ పాలరాజు



విజయనగరం: ఫోరెన్సిక్ పరీక్షలకు పంపే వస్తువుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని అధికారులకు జిల్లా ఎస్పీ జి.పాలరాజు హెచ్చరించారు. బుధవారం మాసాంరత నేర సమీక్షా సమావేశం ఆర్మ్‌డ్ రిజర్వ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన నేరాల దర్యాప్తులో సాక్ష్యం పొందేందుకు స్వాధీనపర్చుకున్న వస్తువులను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కుపంపిలని, అనంతరం నివేదికలను పొందాలని వాటిపట్ల అప్రమత్తం అవసరమని అన్నారు. మద్యం బహిరంగంగా సేవించినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా వారిపై నమోదు చేసిన కేసుల అభియోగ పత్రాలను ద్వితీయశ్రేణి న్యాయస్థానాల్లో త్వరితగతిన దాఖలు చేయాలన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు గ్రామాలు ఎంపిక చేసి మద్యపాన రహితంగా తీర్చిదిద్దాలని కోరారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి పాఠశాలల్లో 1000 గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. రవాణాశాఖ ఆధ్వర్యంలో లెర్నింగ్ లైసెన్సులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రాజీ లేకుండా నేరాల నియంత్రణకు ఉపక్రమించాలని కోరారు. వాహనాల అక్రమ పార్కింగ్‌లకు వీల్ లాక్ లను అధికారులకు అందించారు.

ఈ సమీక్షా సమావేశంలో మద్యరహిత జిల్లాగా మార్చాలన్న సంకల్పాన్ని గట్టిగా చెప్పారు. ఇందులో ఒఎస్‌డి విక్రాంత్ పాటిల్, అదనపు ఎస్పీ ఎం.నర్సింగరావు, పార్వతీపురంఎఎస్పీ ఎం.దీపికా పాటిల్, బొబ్బిలి ఎఎస్పీ గౌతమీ శాలి, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, డిప్యూటి ట్రాన్స్‌పోర్టు కమీషనర్ బి.కృష్ణవేణి , తదితర జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## విజయనగరం కలెక్టర్ హరి జవహర్‌లాల్‌కు సన్మానం



విజయనగరం: గ్రామ స్వరాజ్ అభియాన్ అమలులో జాతీయ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్‌ను రెవెన్యూ యంత్రాంగం ఘనంగా సన్మానించింది. బుధవారం తన ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్‌కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, రెవెన్యూ అధికారి జె.వెంకటరావు ఇతర రెవెన్యూ సిబ్బంది కేక్ కట్ చేయించి పూలమాలలతో, శాలువతో సన్మానించారు.

తదనంతరం ప్రభుత్వ వైద్యులు కలెక్టర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెంటెండెంట్ సీతారామారావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### చిరుత పులి మూత్రంతో సైన్యానికి గొప్ప మేలు

న్యూఢిల్లీ : చిరుత పులి మూత్రం భారత సైన్యానికి ఎంతో ఉపయోగపడింది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీరులో ఉగ్రవాదులను ఏరివేసేందుకు 2016 సెప్టెంబరు 28-29 మధ్య రాత్రి భారత సైన్యం సాహసోపేతంగా లక్షిత దాడులు (సర్జికల్ స్ట్రైక్స్) నిర్వహించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన ఓ ముఖ్యమైన విషయాన్ని లెఫ్టినెంట్ జనరల్ ఆర్ ఆర్ నింభోర్కర్ తెలిపారు. ఆయన నగ్రోటా కార్ప్స్ కమాండర్‌గా గతంలో పని చేశారు.

లెఫ్టినెంట్ జనరల్ నింభోర్కర్ మాట్లాడుతూ లక్షిత దాడులను నిర్వహించిన తమతోపాటు చిరుత పులి మూత్రాన్ని తీసుకెళ్ళినట్లు తెలిపారు. తాము వెళ్తున్న దారిలో గ్రామాల్లో కుక్కలు తమపైకి వచ్చి, అరిచే వీలు ఉండటంతో, వాటిని దూరంగా ఉండేలా చేయడానికి చిరుత పులి మూత్రాన్ని తీసుకెళ్ళామన్నారు. చిరుత పులులంటే కుక్కలకు భయమని, అందువల్ల ఆ ఆలోచన వచ్చిందని తెలిపారు. తమ ఆలోచన సత్ఫలితాలిచ్చిందన్నారు. కుక్కలు తమవైపు రావడానికి సాహసం చేయలేకపోయాయన్నారు.

భారతదేశంలోకి చొరబడేందుకు కొందరు ఉగ్రవాదులు పొంచి ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో బారత సైన్యం ఈ దాడులు నిర్వహించింది. దాదాపు 50 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టి, విజయవంతంగా తిరిగి వచ్చింది.

# ప్రజా సంకల్పయాత్రకు పగడ్బందీ ఏర్పాట్లు :

## వైయస్సార్ సి.పి.సీనియర్ నాయకులు బొత్ససత్యనారాయణ

విజయనగరం: ఈ నెల 17నుండి జిల్లాలో ప్రారంభమయ్యే వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర విజయవంతం చేయాలని రాష్ట్ర వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ సీనియరు నాయకులు బొత్స సత్యనారాయణ జిల్లా వైసిపి శ్రేణులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఫూల్‌బాగ్ ప్రాంతంలో గల జగన్నాధ్‌ఫంక్షన్‌హాలులో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం పార్టీ అద్యక్షులు బెల్లాన చంద్రశేఖర్ అద్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ నెల 17 ఉదయం శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం చింతలపాలెం గ్రామంలో జగన్‌పాదయాత్ర ప్రవేశిస్తుందని జిల్లా వ్యాప్తంగా గల పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు జగన్ మోహన్‌రెడ్డిని ఘనంగా స్వాగంతించాలని కోరారు. సాయంత్రం కొత్తవలసలో బహిరంగసభ జరుగుతుందన్నారు. పాదయాత్ర జిల్లాలోని 9 అసెంబ్లీ నియోజక వర్గాలలో ఉంటుందని, నియోజకవర్గాల సమన్వయకర్తలు అందరిని కలుపుకుపోయి, ఒకే నాయకత్వం, ఒకే కార్యక్రమంగా సమన్వయంతో పనిచేయాలన్నారు. పార్టీకి నష్టం, కష్టం కలిగే విధంగా ఏ ఒక్కరు వ్యవహరించినా ఉపేక్షించేది లేదని సత్తిబాబు హెచ్చరించారు. పాదయాత్రలో ప్రతినియోజకవర్గంలో బహిరంగ సభలుంటాయని ప్రజలను సమీకరించి సభలు విజయవంతం చేయాలని ఆయన సూచించారు. విజయనగరం పట్టణంలో ప్రవేశించే సమయానికి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర మూడువేలు కిలోమీటర్లు పూర్తి చేసుకోనున్నందున పట్టణంలో ఒక పైలాన్ ఏర్పాటు చేయనున్నట్లు సత్తిబాబు పేర్కొన్నారు. మరో ముఖ్య అతిధి పార్టీ జిల్లా ఇన్‌చార్జి భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక దూరం పాదయాత్ర చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రజాసంకల్పయాత్ర ఇప్పటివరకు 11 జిల్లాల్లో పూర్తి చేసి ఈ నెల 17న 12వ జిల్లాగా విజయనగరం జిల్లాలో ప్రవేశించడం జిల్లాకొక రికార్డు కానుందని, అదే విధంగా పార్టీ అభ్యర్దులు గెలవడానికి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర మంచి అవకాశంగా భావించాలన్నారు. స్వాగత సన్నాహాలు, జనసమీకరణవంటి ఏర్పాట్లలో రాజీ పడవద్దని కరుణాకరరెడ్డి పార్టీ నేతలను కోరారు. ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ 2014 ఎన్నికలలో ఓటమి చెందినప్పటికి నిరాశ పడకుండా మనందరం కష్టించి పనిచేసి నందున పార్టీ బలంగా ఉందన్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు బొత్స సత్యనారాయణ నాయకత్వంలో పాదయాత్ర విజయవంతం చేసి రానున్న ఎన్నికలలో 9నియోజకవర్గాలలో పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. పాదయాత్ర ఆద్యాంతం ప్రతిగ్రామం, పట్టణం ఒక సంభరంలా ఉండేలా చూడాలని వీరభద్రస్వామి అన్నారు. జిల్లా పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) మాట్లాడుతూ ఈనెల 17 ఉదయం గం॥ 9.00 ల ప్రాంతంలో చింతలపాలెంలో పాదయాత్ర ప్రవేశించి కొత్తవలసలో మద్యాహ్నం బహిరంగసభ ఉంటుందని అచ్చట నుండి అలమండ, భీమసింగి వద్ద గజపతినగరం నియోజకవర్గంలో ప్రవేశిస్తుందన్నారు. విజయనగరం పట్టణం " వై జంక్షన్ వద్ద విజయనగరం నియోజకవర్గంలో ప్రవేశించి పట్టణం గుండా నెల్లిమర్ల, గరివిడి, మెరకముడిదాం మండలాలు గుండా దత్తిరాజేరు మండలం పోరలిలో ప్రవేశించి మరలా గజపతినగరం నియోజకవర్గంలో ప్రవేశిస్తుందని శ్రీనివాసరావు తెలిపారు. రామభద్రపురం,సాలూరు, బొబ్బిలి నియోజకవర్గం వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు.పార్వతీపురం, కురుపాం నియోజకవర్గాల పాదయాత్ర రూటుమ్యాపు త్వరలో ప్రకటిస్తామన్నారు. పాదయాత్రకు పార్టీ శ్రేణులు ప్రజలను సమీకరించి ప్రతీనియోజకవర్గంలో జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వస్వాగతం పలకాలని నాయకులను కోరారు.

బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేద్దామన్నారు.సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొర మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త గడపగడపకూ వెళ్లి జనసమీకరణ చేసి పాదయాత్రను విజయవంతం చేసి జగన్‌ను ముఖ్యమంత్రిని చేద్దామన్నారు.

సమావేశంలో వైసిపి కార్యక్రమంలో కురుపాం ఎమ్మెల్యే శ్రీమతి పుష్పశ్రీవాణి రాష్ట్ర సమన్వయ కర్త తలశిల రఘురాం, విశాఖ, అరకు పార్లమెంటు నియోజకవర్గాల అద్యక్షులు తైనాల విజయకుమార్, ఎస్.పరీక్షిత్‌రాజు, అసెంబ్లీనియోజకవర్గాల సమన్వయ కర్తలు పి.సాంబశివరాజు, బొత్సఅప్పల నర్సయ్య. ఎస్.వి.చినప్పలనాయుడు, కడుబండి శ్రీనివాసరావు, అలజంగి జోగారావులతో పాటు మాజీ ఎమ్మెల్యేలు వాసిరెడ్డి వరదరామారావు, బడ్డుకొండ అప్పలనాయుడులు ప్రసంగించారు.డిసిఎమ్ఎస్ అద్యక్షులు ఎస్‌వి రమణరాజు, ఇందుకూరి రఘురాజు,అవనాపు విజయ్,పిళ్ళా విజయకుమార్, మహిళానేత రెడ్డి పద్మావతి, కాళ్ళ గౌరీశంకర్, చనుమల వెంకటరమణ, అంబల్ల శ్రీరాములునాయుడు, పులిరాజు, డాక్టరు సురేష్, నెక్కల నాయుడుబాబు, రొంగలి జగన్నాధం, అవనాపు విక్రమ్, జమ్మాన ప్రసన్నకుమార్, గర్బాబు ఉదయబాను, కందుల రఘుబాబు, జరజాపు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఔత్సాహికులకు స్ఫూర్తిదాయకం....మున్నా మీన్స్ డాన్స్

విజయనగరం:ఔత్సాహికులకు శిక్షణ, తర్ఫీదు, వారిలో నిగూఢమైన నైపుణ్యానికి వెలికితీసేందుకు అక్కడ నృత్య కాళాకారుడు నిత్యం శ్రమిస్తూనే ఉంటాడు. తనకు ఏ అవార్డు వస్తుందని కాదు. తన విద్యార్థులకు, శిక్షణ తీసుకుంటున్న వారికి మనమిచ్చే ప్రోత్సాహం ఏమిటి? వారిలో ఉన్న సృజనకు మనం ఇచ్చిన మంచి బాట ఏది? ఇవే ప్రశ్నలు తనవి. అందుకే అక్కడ శిక్షణ పొందిన వారు మంచి స్థానంలోనే ఉంటారు. అతని పేరే మున్నా. ఒక చిన్న డాన్స్ స్కూల్ అయినా వందల సంక్యలో పిల్లలకు తర్ఫీదు. వచ్చిన ఆదాయాన్ని చూడరు. వచ్చిన కళాకారులనే చూసి మురిసిపోతుంటాడు. అందుకే ఉన్నత స్థానంలో ఉన్నవారు, పేదవారు కూడా వారి పిల్లలను అక్కడ శిక్షణకు పంపిస్తారు. వారిలో దాగిఉన్న కళాతృష్ణను గమనించి వారికి తరుచూ ప్రదర్శనలు ఏర్పాటు చేస్తాడు. కేవలం వీడియోల ద్వారా వారు చేసిన నృత్యాలు తీసి వారిలో లోపాలను సరిదిద్ది, అవి నెట్ ద్వారా పెడతాడు. ఇలీవల మున్నా మైఖైల్ డాన్స్ అకాడమీ తరఫున తన కొరియోగ్రఫీలో ఎం.నవీన్‌కుమార్(సార్ట్‌మూవీ డైరక్టర్) ద్వారా బుర్రాకా..మత్రాకా నృత్యాన్ని తీసారు. వినీష్ సింగ్, సంజలి, హర్షారెడ్డి, మిష్టర్ నితీస్ రాజ్, ఎం.సీతారెడ్డి, లిఖిత్, సూర్య, విరాజ్, ఆకాష్ వర్మ, రాజ్‌పాల్, మోక్షి, బోనాకృతి, పార్థసారధి, శివాని, మనస్విని,



శ్రీను, సిత్మత, సాత్విక్, కళ్యాణ్, అత్యుత్, ప్రవల్లిక, రామకృష్ణ(ఆర్.కె.), ప్రణమ్ తదితరులతో బుర్రా శ్రీను కెమెరాతో తీసిన సాంగ్ వీక్షకులను అలరించింది. అయిదేళ్ళ వయసు నుంచి 15 ఏళ్ళ పిల్లలతో అద్భుతమైననృత్యం చేయించిన మున్నాను పలువురు అభినందనలతో ముంచెత్తారు.

మొదటి పేజీ తరువాయి

## పోలవరం ఆంధ్రులకు వరం



అన్నారు. నదుల అనుసంధాన వేదిక, ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి, ఎన్నో సంచలనాలకు, రికార్డులకు వేదికైన పోలవరం ప్రాజెక్టు చరిత్రలో మరో అధ్యాయానికి బుధవారం శ్రీకారం చుట్టారు. ప్రాజెక్టు స్పిల్‌వే అంతర్భాగంలో నిర్మించిన గ్యాలరీని ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి గ్యాలరీలో నడిచారు. వారి వెంట మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు గ్యాలరీలో నడిచారు.

అంతకుముందు చంద్రబాబు కుటుంబ సభ్యులతో అమరావతి నుంచి హెలికాప్టర్‌లో పోలవరం వద్దకు చేరుకున్నారు. గ్యాలరీ పూర్తి సందర్భంగా ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరించి ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.

గ్యాలరీలో నడక సంక్లిష్టం కావడంతో అన్ని శాఖల అధికారులు సంయుక్తంగా ఏర్పాట్లు చేశారు. గ్యాలరీలో వైద్య బృందాలు, ఆక్సిజన్ సిలిండర్లు, అత్యవసరమైతే తరలించేందుకు అంబులెన్సులు సిద్ధం చేశారు. దాదాపు రెండు వేల మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు కోసం వినియోగించారు. మరో వెయ్యి మంది గ్రేహౌండ్స్, సీఆర్‌పీఎఫ్ దళాలు కుక్కునూరు, వేలేరుపాడు మండలాలతో పాటు తూర్పుగోదావరి జిల్లా వైపున ఉన్న అడవుల్లో కూంబింగ్ నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు పరిసరాలను పోలీసులు ఈ ప్రాజెక్టును తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి బందోబస్తును 11 సెక్టార్లుగా విభజించారు. అటు ప్రజలు.. ఇటు ప్రజాప్రతినిధుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## ముస్లింలపై చంద్రబాబుది కపట ప్రేమ

మైనార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వైఎస్ జగన్ మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ అధికారంలోని రాగనే ఎస్సీ,ఎస్టీ, బీసీలకు కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు హయాంలో కార్పొరేషన్లు పూర్తిగా అవినీతిమయంతో కూడి ఉన్నా యని.. తమ ప్రభుత్వం అధికారం లోకి రాగానే

కార్పొరేషన్ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. టీడీపీ పాలనలో ముస్లింలు అత్యంత వెనుకబడి ఉన్నారని.. కేవలం ఎన్నికల సమయంలోనే ఆయనకు ముస్లింలు గుర్తుకు వస్తారని వైఎస్ జగన్ విమర్శించారు. ఎన్నికల్లో భాగంగానే ఇటీవల గుంటూరులో నారా హమారా.. ముస్లిం హమారా అనే కార్యక్రమం పెట్టారని మండిపడ్డారు. ముస్లింలకు మంత్రివర్గంలో ప్రాతినిథ్యం ఎందుకు లేదని ప్రశ్నించిన ముస్లిం పిల్లలపై అన్యాయంగా అక్రమ కేసులు పెట్టించారని ధ్వజమెత్తారు.

## కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు

ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రివర్గం... విజయవాడ, జోర్‌హాట్, భోపాల్, కురుక్షేత్రలో ఎన్‌ఐడీల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గతంలో విజయవాడలో ఎన్‌ఐడీకి శంకుస్థాపన చేసిన కేంద్రం ప్రభుత్వం అమరావతి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్‌కు జాతీయ ప్రాధాన్యత గల విద్యాసంస్థగా గుర్తింపునిచ్చింది. ఎన్‌ఐడీ పేరును ఎన్‌ఐడీ అమరావతిగా మార్పు చేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

## మీకు ఒక్క నిమిషం కూడా పాలించే అర్హత లేదు

కార్యక్రమాల నిర్వహణ కోసం ఈవెంట్ మేనేజ్ మెంట్ కంపెనీలకు ఎంత చెల్లించారో చెప్పాలని కన్నా డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆడిటోరియాలు ఉన్నా వాటిని పక్కన బెట్టి ప్రైవేటు ఫంక్షన్ హాళ్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలకు డబ్బులు దోచిపెడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర సచివాలయంలో వర్షం పడిన ప్రతిసారి నీరు లీకవుతోందని... దీంతో రాష్ట్ర పరువు బజారున పడుతోందని లేఖలో విమర్శించారు. వందల కోట్ల రూపాయలతో నిర్మించిన భవనాలు లీకవటానికి కారణాలేంటో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

తెదేపా పరిపాలనలో మహిళా ఉద్యోగులపై దాడులు పెరిగిపోయాయని కన్నా ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. ఇంతటి అసమర్థ ప్రభుత్వానికి ఒక్క నిమిషం కూడా పాలించే అర్హత లేదన్నారు. ఏపీఎన్ఆర్టీ సీఈవోగా అమెరికా పౌరసత్వం ఉన్న వేమూరి రవిని నియమించారని... అందులో అక్రమాలు జరిగితే ఆయన్ని మన చట్టాల ప్రకారం శిక్షించలేమని లేఖలో పేర్కొన్నారు.

## నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

నాటికి మంజూరైన పనులన్నింటినీ వేగవంతం చేయాలన్నారు. పిఎంజిఎస్‌వైకు సంబంధించి ఏజెన్సీ ప్రాంత మండలాల్లో రోడ్ల నిర్మాణాలు ఆలస్యమౌతున్నాయని, దానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పాడేరు డివిజన్‌లో అటవీ శాఖ అనుమతులు ఇవ్వడం లేదని, ఆర్ఓఎఫ్ఆర్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, అధికారులు తెలపగా అందుకు ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆర్ఓఆఎఫ్ఆర్ కేసులు పెండింగ్ లేకుండా అటవీ శాఖ అనుమతులను వెంటనే మంజూరు చేయాల్సిందిగా చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సును ఆదేశించారు. మారుమూల గ్రామాలలో రోడ్ల నిర్మాణాలకు ఆటంకాలు కలగకుండా తగు సెక్యూరిటీ నియమించాల్సిందిగా రూరల్ ఎస్‌పికి సూచించారు. గిరిజన ప్రాంత మండలాలలో పనుల పరిశీలన నిమిత్తం మండలానికి ఇద్దరు చొప్పున ఔట్ సోర్సింగ్ సిబ్బందిని థర్డ్ పార్టీ వెరిఫికేషన్ కింద నియమించడం జరుగుతుందన్నారు. రోడ్లు మరియు బ్రిడ్జిల నిర్మాణాలలో భాగంగా భద్రతా ప్రమాణాలను పాటించాలన్నారు. పనులు చేస్తున్న వర్కర్లు సేఫ్టీ జాకెట్స్, గ్లౌజెస్, హెల్మెట్స్, వారి కుటుంబాల పిల్లలకు షెల్టర్, టాయిలెట్స్ తదితరాలను తప్పని సరిగా ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై సైనేజెస్ ఏర్పాటు తప్పని సరి అన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. ఈ సంవత్సరం ఉపాధి హామీ పథకం అమలులో జాతీయ స్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపినందుకు ప్రతీ ఒక్కరికీ అభినందిస్తున్నానన్నారు. అదే విధంగా పలు పథకాలకు సంబంధించి పది అవార్డులను అందుకోవడం జరిగిందన్నారు. పిఎంజిఎస్‌వై పథకానికి సంబంధించి క్వాలిటీ కంట్రోల్‌కు ద్వితీయ స్థానం లభించిందన్నారు. వచ్చే సంవత్సరం ప్రథమ స్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌ను అభినందిస్తూ శాలువతో సన్మానించారు.

ఈ సమావేశంలో రూరల్ ఎస్‌పి రాహుల్ దేవ్ శర్మ, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రాహుల్ పాండే, ఎస్ఇపిఆర్ వేణుగోపాల్, ఇంజనీర్ ఇన్ చీఫ్ ఆర్. వెంకట్రావు, మూడు డివిజనల్‌ల డిఎఫ్ఓలు, ఇఇలు, డిఇలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఘనంగా అంకురార్పణ

పెద్దశేష వాహనసేవ జరగనుంది. పెద్ద శేష వాహన సేవతో శ్రీవారి వాహన సేవలు ప్రారంభం కానున్నాయి. రేపటి నుంచి తొమ్మిది రోజుల పాటు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు తితిదే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

# సెప్టెంబర్ 15న గీతం 9వ స్నాతకోత్సవం

## ముఖ్య అతిధిగా కేంద్ర ఆరోగ్య పరిశోధనా విభాగం కార్యదర్శి

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 9వ స్నాతకోత్సవాన్ని సెప్టెంబర్ 15వ తేదీన నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు తెలిపారు. గీతం స్నాతకోత్సవానికి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆరోగ్య పరిశోధనా విభాగం కార్యదర్శి, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి డైరక్టర్ జనరల్ ప్రొఫెసర్ బలరామ్ భార్గవ ముఖ్య అతిధిగా హాజరు కానున్నారని వైస్ ఛాన్సలర్ తెలిపారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖ ప్రాంగణం నుంచి ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, సైన్స్, ఎంబిఎ, బిబిఎమ్, ఇంటర్నేషనల్ బిజినెస్, బిఎ సోషల్ సైన్స్, ఎమ్.ఎ సైకాలజీ, ఇంగ్లీషు, కోర్సులు పూర్తి చేసిన పట్టభద్రులు, పిహెచ్‌డి డిగ్రీలు అందుకున్న వారికి స్నాతకోత్సవ పట్టాలను ముఖ్యఅతిధి సమక్షంలో అందజేస్తామన్నారు.

గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు అధ్యక్షతన జరగే స్నాతకోత్సవంలో ముఖ్యఅతిధి ప్రొఫెసర్ బలరామ్‌భార్గవకు డిఎస్సీ (డాక్టర్ ఆఫ్ సైన్స్)ను అందజేస్తామన్నారు.

**ప్రొఫెసర్ బలరామ్ భార్గవకు 'డిఎస్సీ ' గౌరవ డాక్టరేట్**

ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ (ఎయిమ్స్) లో కార్డియాలజీ విభాగం ప్రొఫెసర్‌గా కూడా వ్యవహరిస్తున్న బలరామ్‌భార్గవ హృద్రోగ నిపుణుడిగానే కాక బయోమెడికల్ పరిశోధనలు, ప్రజారోగ్యం, వైద్య విద్య పరిశోధనా రంగాలలో విశేష కృషి చేశారు. లండన్‌కు చెందిన వెల్‌కమ్ ట్రస్ట్ సహకారంలో గుండెపోటును నివారించే వైద్య పరికరాన్ని రూపొందించే ప్రాజెక్టు నిర్వహిస్తున్నారు.యునెస్కో అంతర్జాతీయ గినియు అవార్డుతో పాటు, భారత దేశ అత్యున్నత పౌర పురస్కారం 'పద్మశ్రీ'ని అందుకున్నారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్, నేషనల్ అకాడమి ఆఫ్ సైన్సస్, టాటా ఇన్నోవేషన్ ఫెలోషిప్ వంటి పలు సంస్థల నుంచి ప్రతిష్టాత్మక అవార్డులు స్వీకరించారు.

**పేరి రవి కుమార్‌కు గౌరవ డాక్టరేట్ 'డిలిట్'**

విశాఖ చెందిన విశ్రాంత రక్షణదళ అధికారి (డిఫెన్స్ అకౌంట్స్), తెలుగు పండితుడు పేరి రవికుమార్‌కు గీతం 9వ స్నాతకోత్సవంలో డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డిలిట్) గౌరవ డాక్టరేట్‌ను అందించనున్నారు.

రక్షణ దళాలలోని పలు విభాగాలలో ఆర్థిక నిపుణుడుగా పనిచేసి భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి హోదాలో స్వచ్ఛంధ పదవీ విరమణ చేసిన పేరి రవికుమార్ తెలుగు భాషా వ్యాప్తికి విశేష కృషి చేస్తున్నారు. 'పద్యవిధ్య' గ్రంధ రచన ద్వారా తెలుగువారికి చేరువ అయిన పేరి రవికుమార్ తెలుగు శతావధానం, అష్టావధానం కార్యక్రమంలో తన ప్రతిభను చాటారు.పేరి రవికుమార్ సంకలనం చేసిన కావ్యకౌముది, అనంతగీతం వంటివి పండితుల ప్రశంసలను అందుకున్నారు.

గీతం స్నాతకోత్సవంలో పై ప్రముఖులతో పాటు ఉత్తమ పరిశోధకులకు, ఉత్తమ సిద్ధాంత వ్యాసాలను ,(పిహెచ్‌డి) సమర్పించిన వారికి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలను అందజేయనున్నట్లు గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు తెలిపారు.

# దోమలను తరిమి కొడదాం



విశాఖ సిటీః విషజ్వరాలతో నగరాన్ని వణికిస్తున్న దోమల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గాయత్రీ విద్యా పరిషత్ ఉపాధ్యక్షుడు ఆచార్య డి. దక్షిణా మూర్తి హెచ్చరించారు. దోమలపై దండయాత్రలో బాగంగా బుధవారం ఈస్ట్‌పాయింట్ కాలనీలో గాయత్రీ విద్యా పరిషత్ ఎంఎల్‌బీటీ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈస్ట్ పాయింట్ కాలనీ, జాలారి పేట, గాంధీ సెంటర్, బీచ్ రోడ్డులలో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అవగాహన కలిగించారు. పాఠశాలకు చెందిన 300 మందికి పైగా విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె. మధురవాణి, సీఆర్‌పీ పి. గణపతి రావు, మహానగర పాలక సంస్థ వైద్య విభాగం అధికారులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ఆరోగ్యం ప్రాథాన్యం, దోమల నియంత్రణ, డెంగూ దోమల నివారణపై అవగాహన కలిగించారు. నీటి నిల్వలు లేకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

# అమెరికన్ కంపెనీకి గీతం విద్యార్థుల ఎంపిక



సాగర్‌నగర్ : అమెరికాలోని బోస్టన్ ప్రధాన కార్యాలయంగా పనిచేస్తూ 30 దేశాలలో విస్తరించిన ఫార్చ్యూన్ 500 కంపెనీలలో ఒకటిగా పేరొందిన 'స్టేట్ స్ట్రీట్ ' సంస్థ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం ప్రాంగణ నియామకాలను నిర్వహించింది. ముందుగా ఆన్‌లైన్ పరీక్ష ద్వారా ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరంలో అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసిన సంస్థ గ్రూప్ డిస్కషన్, సాంకేతిక విభాగం, హెచ్ ఆర్ విభాగం ఇంటర్వ్యూల ద్వారా ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థులను ఎంపిక చేసుకుంది. ఎంపికయిన విద్యార్థులకు అసోసియేట్ ఇంజనీర్ హోదాతో పాటు వార్షికంగా 5 లక్షల రూపాయల వేతనాన్ని అందించనున్నట్లు ప్రకటించింది. ఇటీవలే ప్రపంచ ప్రఖ్యాత సంస్థ మైక్రోసాఫ్ట్ భారీ వేతనంతో గీతం విద్యార్థులను ఎంపిక చేసుకోగా ప్రాంగణ నియమకాలలో పెద్ద ఎత్తున విద్యార్థులు ఎంపిక కావడం పట్ల విశ్వవిద్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. ఇప్పటి వరుకు జరిగిన వివిధ సంస్థల ప్రాంగణ నియామకాలలో దాదాపు 100 మంది విద్యార్థులు ఎంపికవడం గమనార్హం.

కాగా ప్రాంగణ నియామకలలలో పెద్ద ఎత్తున విద్యార్థులు ఎంపిక కావడం పట్ల గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫసర్ కె.క్ష్మీప్రసాద్, ట్రైనింగ్ ప్లేస్ మెంట్ అధికారి కమాండర్ గురుమూర్తి గంగాధరన్ అభినందించారు.

# కాలువలు, గెడ్డలులో చెత్త వేయవద్దు



విశాఖపట్నం : కాలువలు, గెడ్డలులో చెత్త వేయడం ద్వారా మురుగు నీరు నిల్వ అయి దోమలవ్యాప్తికి దోహదపడుతుందని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. యం.వి.పి కాలనీ ఆదర్శనగర్, దొండపర్తి వెంకటరాజు నగర్, అనకాపల్లి ఒకటవ వార్డులలో జ్వర బాధితుల కుటుంబాలను బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్యాసివ్ సర్వయిలెన్స్ ద్వారా జ్వరాల పట్ల అప్రమత్తం చేసినది లేనిది కనుక్కోన్నారు. వచ్చి అప్రమత్తం, జాగ్రత్తలు చెప్పినట్లు పేర్కోన్నారు. అనంతరం జోనల్ సిబ్బందికి ఓపెన్ ప్లేస్‌లను పరిశుభ్రపరచాలని కోరారు. చెత్త కనబడితే వెంటనే తొలగించాలని ఆదేశించారు. 10వ వార్డు ఆదర్శనగర్‌లో చెత్తను ఎత్తడం లేదని, కాలువలలో సిల్ట్ తొలగించడం లేదని, రోడ్డుపై ఇసుక, పిక్క, బిల్డింగ్ మెటీరియల్ వేయడం వలన దుర్వాసనతో బాటు దోమలు వ్యాప్తి చెందుతున్నట్లు వివరించారు. తక్షనం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డుపై బిల్డింగ్ మెటీరియల్ తొలగించాలని ఏసిపి నాయుడును ఆదేశించారు. రెండవజోన్ 10వ వార్డు, 8వ వార్డులలో పర్యటించారు. జ్వరబాధిత కుటుంబాన్ని పరామర్శించారు. జోనల్ కమిషనర్ నల్లనయ్య ఇ.ఇ వెంకటి, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మితులసి తదితరులు పాల్గోన్నారు. అనంతరం దోండపర్తి వి.ఆర్.నగర్ శ్రీనివాస రెసిడెన్సీలో జ్వర బాధితుని తల్లిని పరామర్శించి బాబు ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోన్నారు. లార్వా లభించలేదని తెలుపగా 200 గృహాల పరిధిలో స్ప్రేయింగ్ జరిపి ఏక్టివ్ సర్వయిలెన్స్ నిర్వహించాలని ఆదేశించారు. తదుపరి 28వ వార్డు టైలర్స్ కాలనీలో జ్వరం సోకిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జి పొందిన వానిని ఆరోగ్యం గురించి వాకబు చేశారు. జ్వరం ఎలా సోకిందని అడుగగా మధురవాడ జాతర ఎదురుగా నున్న కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నానని నాలుగు రోజుల క్రితం ఇంటికి వచ్చానని జ్వరం సోకిందని తెలిపారు. లార్వా ఆనవాలు దోరకలేదని తెలిపారు. అనంతరం బాపూజీ నగర్‌లో డెంగూ జ్వరంగా నిర్ధారించిన మూడు సంవత్సరాల బాబు తల్లిని ప్రశ్నించి ఆరోగ్యం గురించి వాకబు చేశారు. ప్రస్తుతం జ్వరం లేదని ఒక్క రోజులో తగ్గిపోయిందని తెలిపారు.

# మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



విశాఖపట్నంః మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్, ఉత్తర నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కె గోపాల్‌రెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా 31వ వార్డు కాంగ్రెస్ కార్యాలయం వద్ద బుధవారం మట్టి వినాయక ప్రతిమలను ఆయన ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ పూజ్యుడు అయిన గణేషునికి ప్రతి ఇంటా ప్రత్యేక పూజలు జరుపుకోవాలని ఆయన అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, వివిధ రసాయనాల రంగులను ఉపయోగించి తయారు చేసిన వినాయక విగ్రహాలను విడనాడి పర్యావరణ హానికరం కాని మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని ఆయన కోరారు. ఈ విగ్రహాలు నిమజ్జనం చేసిన చెరువులు, నదులలోని జీవరాశులకు ఎటువంటి నష్టం వాటిల్లదన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు టి రాంబాబు, కొయిలాడ శంకరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న వైకాపా ఎమ్మెల్యేలు



సింహాచలం: సింహాచలం శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామి వారిని వైఎస్‌ఆర్ సీపీ రాయచోట ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డి మరియు రాజంపేట ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ సాంప్రదాయ ప్రకారం అధికారులు, వైదికులు స్వాగతం పలుకగా అంతరాలయంలో ప్రత్యేక అర్చనలు జరపగా, అనంతరం కప్పస్తంభ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం బేడా మంటపంలో వైదికులు ఆశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వారికి స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదం అందజేశారు.

# సమత కళాశాలలో డెంగ్యూ గురించి అవగాహన సదస్సు





విశాఖ సిటీః ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సమత కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డెంగ్యూ, మలేరియాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా హెల్త్ సూపర్‌వైజర్ టి. శంకరరావు మరియు టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ ఎన్. అప్పలరాజుచే మలేరియా, డెంగ్యూ యొక్క లక్షణాలు, నివారణ కొరకు తీసుకోవాల్సిన చర్యలను చెబుతూ అలాగే నీరు నిల్వ ఉండడం వలన వచ్చే వ్యాధులను మరియు దోమ కాటు వలన వచ్చే వ్యాధులను క్లుప్తంగా వివరంచడం జరిగింది. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఏయూ పాలక మండలి సభ్యురాలు డా. ఎస్. విజయరవీంద్ర మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి మలేరియా, డెంగ్యూపై అవగాహన పెంచుకుని తన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున ఈ వ్యాధి బారిన పడకుండా తగు జాగ్రత్త వహించాలని ప్రతిజ్ఞ చేయిండం జరిగింది. మరియు డైరెక్టర్ ప్రొఫెసర్ బి. మురళికృష్ణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తన తోటి వారితో వీటిపై అవగాహన పెంపొందించి ఈ వ్యాధి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓలు జి. వెంకటేశ్వరరావు, డాక్టర్ బి. రాజేష్ మరియు అధ్యాపకులు, 200 మంది విద్యార్థినీ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగింది.

### వినాయకచవితి వేడుకలకు

# ముస్తాబైన మండపాలు



అచ్యుతాపురం: మండలంలోని పలు గ్రామాలలో భారీ విగ్రహాలు ఏర్పాటు చేసి 7 నుంచి 9రోజుల లోపు వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిం చేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

మండలంలో మత్స్య కార గ్రామమైన పూడిమడక పంచాయితీ లోని కడపాలెం, జాలారి పాలెం, కొండ పాలెం, పూడి మడక గ్రామా లలో భారీ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. యువత వారం రోజుల ముందునుండే వినాయకచవితి వేడుకలకు మండపాలను ముస్తాబు చేస్తున్నారు.

# యువత నైపుణ్యాలతో సుసంపన్నం కావాలి

- కళాశాల స్థాయిలో విద్యార్థులు నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి
- ఇగ్నైట్ స్కిల్లింగ్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన తరగతులు



విశాఖపట్నంః యువత నైపుణ్యాలతో సుసంపన్నం కావాల్సిన అవసరం ఉందని ఏయూ సాఫ్ట్‌స్కిల్క్ శిక్షకుడు చల్లా క్రిష్ణవీర్ అభిషేక్ అన్నారు. తరగపువలన అయశ్రీ క్రిష్ణా జూనియర్, డిగ్రీ కళాశాలలో ఇగ్నైట్ స్కిల్లింగ్ సెంటర్ నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ అవగాహన తరగతులను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నేడు యువత తన సామర్థ్యాలను ప్రస్పుటం చేయడానికి అవసరమైన నైపుణ్యాలను కళాశాల స్థాయిలోనే అందించడం జరుగుతోందన్నారు. ఇగ్నైట్ స్కిల్స్ ఇనిస్టిట్యూట్ సిఇఓ వంశీక్రిష్ణ మాట్లాడుతూ భారత్ శరవేగంగా సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోందన్నారు. దీనిలో భాగంగా యాంత్రీకరణకు అవసరమైన నైపుణ్యాలను యువత కలిగి ఉండాలన్నారు. దీనిలో భాగంగా గ్రామీణ యువతకు నైపుణ్యాలపై అవగాహన కల్పించే దిశగా పనిచేస్తున్నామన్నారు.

కళాశాల కరస్పాండెంట్ నర్సింగ రావు మాట్లాడుతూ యువత తమ భవిష్యత్తును మలచుకోవాలనే ఉద్దేశంతో నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులకు సాఫ్ట్‌స్కిల్స్, భావ ప్రకటన నైపుణ్యాలు, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ షేక్ నవాజ్ షరీఫ్, సిఓఓ షేక్ సల్మా, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. విశాఖ వాసులు కుటుంబ సమేతంగా విచ్చేసి పూర్తిస్థాయిలో ఆనందించే విధంగా ఈ ప్రదర్శన నిలవనుంది. వీటికి అదనంగా చిన్నారులతో కలసి గడపడానికి ప్రతీరోజు సాయంత్రం ప్రత్యేక వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఏర్పాటు చేసిన ప్రదర్శనకు విశాఖ వాసులు నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. దీనినిని విశాఖ వాసులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పందులను బహిరంగ ప్రదేశాలలో విడిచి పెట్టవద్దు

విశాఖపట్నం :- పందులను బహిరంగ ప్రదేశాలలో విడిచి పెట్టడం ద్వారా కాలనీవాసులు ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు ఎదుర్కోంటున్నట్లు జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కోన్నారు. ఆరవజోన్ 70వ వార్డు వుడా కాలనీని అనుకొని ఉన్న ప్రభుత్వ స్థలంలో షెడ్లను వేసుకొని పందుల పెంపకం చేపట్టిన వారిని బుధవారం ఖాళీ చేయించారు. వుడా కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు, గతంలో పందుల పెంపకం దారులతో సంప్రదింపుల అనంతరం ఖాళీ చేయకుండా ఉండడంతో జె.సి.బిలు, లారీలు, సిబ్బంది వచ్చి కమిషనర్, జోనల్ కమిషనర్, ప్రజారోగ్య సిబ్బంది సమక్షంలో ఖాళీ చేయించారు. ఈ సందర్భంగా పందులను బహిరంగ ప్రదేశాలలో విడిచి పెట్టవద్దని, పందుల పెంపకం దారులకు వారంరోజుల గడువుఇచ్చారు.

పందుల కోసం తాత్కాలికంగ పెంపకందారులు ఏర్పాటు చేసుకొన్న షెడ్లను తొలగించారు. పందులను పెంపకం దారులు స్వయంగా, సక్రమంగా నిర్వహించుకోవాలని ఆదేశించారు. కాలనీవాసులు ఎదుర్కోంటున్న సమస్యలను, పందుల పెంపకం దారులు ఖాళీ చేస్తామని ఆంగీకార ప్రతం రాసిచ్చినప్పటికి ఖాళీ చేయకపోవడం వలన స్పెషల్ డ్రైవ్ చేపట్టవలసి వచ్చినట్లు వివరించారు.

కార్యక్రమంలో ఆరవ జోనల్ కమిషనర్ సత్యనారాయణ, ప్రత్యేక అధికారి యస్. వేణుగోపాల్, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్.జయరాం, ఏసిపి లింగేశ్వరరెడ్డి, పి.ఓ బాల్యం రత్నకుమార్, ప్రజారోగ్య పట్టణ ప్రణాళిక సిబ్బంది పాల్గోన్నారు.

# మెస్ చార్జీలు పెంచినందుకు సీఎంకు కృతజ్ఞతలు



రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, పలు సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకిచ్చే మెస్ చార్జీలను రూ. 682 నుండి రూ. 1,400 రూపాయలకు చెందినందుకు గాను అన్ని విశ్వవిద్యాలయాలు, వసతి గృహాల విద్యార్థులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఏపీ యూనివర్శిటీల పరిశోధకులు, విద్యార్థినీ విద్యార్థులు

# విజయభాను

## సంపాదకీయం

### వికటించిన ప్రయోగం

కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయింది అన్న చందంగా తయారైంది జమ్ము కశ్మీర్ పరిస్థితి. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను పీపుల్స్ డెమాక్రటిక్ పార్టీ (పీడీ పీ) కూడా బహిష్కరిస్తుందని మెహబూబా ముఫ్తీ ప్రకటించటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. ఇంతకుముందే నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా కూడా స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తున్నామని ప్రకటించటం గమనార్హం. ఏడు దశాబ్దాలుగా రావణకాష్టంలా రగు లుతున్న కశ్మీర్ సమస్యకు పీడీపీ, బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన పరిస్థితుల్లోనైనా పరిష్కా రం దొరుకుతుందని అందరూ ఆశించారు. కశ్మీర్ సమస్య విషయంలో తూర్పు-పడమరలుగా ఉండే పీడీపీ, బీజేపీ ఓ దీర్ఘకాలిక సమస్య పరిష్కారం కోసం ఆశావహదృక్పథంతో ప్రయత్నిస్తాయని అనుకున్నారు. కానీ జమ్ముకశ్మీర్ ప్రజలు, వారి ఆకాంక్షలు, అభిప్రాయాలకు అనుగుణమైన పాలన అందించటంలో విఫలమవటమే కాదు, సమస్యను మరింత విషమం చేశాయని అనిపిస్తున్నది. పీడీపీ-బీజేపీ సంకీర్ణప్రభుత్వం మూడేండ్ల పాలన జమ్ముకశ్మీర్ ప్రజాకాంక్షలకు అనుగుణంగా నడుచుకోలేదని తేటతెల్లం అయ్యింది. కామన్ మినిమ మ్ ప్రోగ్రాం భూమికగా పనిచేస్తామన్న పీడీపీ-బీజేపీ సంకీర్ణప్రభుత్వం ప్రజలను మరింత దూరం చేసుకున్న దాఖలాలే కనిపించాయి. గతంలోకన్నా ఎక్కువగా ప్రజాందోళనలు, వేర్పాటువాద ఉద్యమాలు ఊపందుకున్నాయంటే, అది పార్టీల బాధ్యతారాహిత్యాన్నీ చాటిచెప్పటమే కాదు, ఓ చారిత్రక సదావకాశాన్ని జారవిడుచుకోవటంగా భావించకతప్పదు. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక (స్వయం) ప్రతిపత్తిని కల్పించే 370 ఆర్టికల్‌నే రద్దుచేయాలని వాదిం చే బీజేపీ, జమ్ముకశ్మీర్‌కు దానికున్న చారిత్రక ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో స్వయం ప్రతిప త్తి ఉండాలని చెప్పే పీడీపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయటం కశ్మీర్ చరిత్రలోనే ఓ మలు పు. కశ్మీర్‌లో బీజేపీ అధికారంలోకి రావటం అనేది ఊహకందనిది. అంతగా జమ్ముకశ్మీర్ సమాజం విభజనకు గురైంది. హిందువుల జనాభా ఎక్కువగా ఉన్న జమ్ములో బీజేపీ ప్రాబల్యం ఉంటే, కశ్మీర్ పీడీపీ, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలకు పెట్టని కోటగా ఉన్నది. అదే సామాజిక విభజన పునాదిగా బీజేపీ తగిన బలాన్ని కూడగట్టి పీడీపీతో కలిసి పాలనా పగ్గా లు చేపట్టింది. దీంతో కశ్మీర్ సమస్య మూలాల్లోకి వెళ్లి, కశ్మీర్ ప్రజల అనుమానాలు, భయా లు దూరంచేసి, ప్రజాభిప్రాయాన్ని కూడగట్టి అడుగులు ముందుకువేయాల్సింది. కానీ ఇం దుకు భిన్నంగా పీడీపీ, బీజేపీ దేనికదిగా తమదైన రహస్య ఎజెండాతో పనిచేశాయా అనిపిస్తున్నది. ఏ ఒక్క సమస్యనూ సంకీర్ణ ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కరించే ప్రయత్నం చేయలేదు. నిరంతర సోదాలు, కూంబింగులు కశ్మీర్ ప్రజల్లో అసంతృప్తిని రాజేశాయనే అభిప్రాయం కూడా ఉన్నది. భద్రతా బలగాల బారి నుంచి వేర్పాటువాద నేతలను రక్షించేందుకు యువత రాళ్లువిసురుతూ రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఏర్పడింది. ఒకానొక దశలో పెద్దనోట్ల రద్దుకూడా స్టోన్‌పెల్టర్స్‌కు నిధులు అందకుండా చేయటానికేనని మోదీ ప్రభుత్వం చెప్పుకున్నది. అలాగే కథువా ఘటన, రంజాన్ సందర్భంగా విధించిన ఏకపక్ష కాల్పుల విరమణ కొనసాగించాలనడం పీడీపీ, బీజేపీల మధ్య అగాథం పెంచాయి. సీనియర్ జర్నలిస్టు షౌజత్ బుఖారీ హత్య కశ్మీర్ పరిస్థితిని మరింత దిగజార్చింది. దీంతో పీడీపీతో మూడేండ్ల పొత్తుకు బీజేపీ చెల్లుచీటి చెప్పింది. ఈ క్రమంలోనే పీడీపీ నేత మెహబూబా ముఫ్తీ కూడా మూడేండ్ల బీజేపీ పొత్తు కషాయం మింగినట్లున్నదని ప్రకటించి తనదైన అసహనాన్ని ప్రకటించటం అనైక్యతను చాటుతున్నది.కశ్మీర్ విషయంలో బీజేపీ దీర్ఘకాలిక దృష్టితో వ్యవహరించకపోగా, ఆర్టికల్- 35ఏతో తేనెతుట్టెను కదిపినట్లయ్యింది. 35ఏ ఆర్టికల్ రాజ్యాంగబద్ధతపై ఓ స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో సవాలు చేయగా, విచారణకు కోర్టు అనుమతిచ్చింది. కశ్మీర్ ప్రజలకు శాశ్వత పౌరసత్వం, ఆస్తులు, ఉద్యోగాలు, చదువులు తదితర అంశాల్లో ప్రత్యేక సదుపాయాలు, అధికారాలను కట్టబెట్టే ఆర్టికల్-35ఏపై వివాదాన్ని తెరమీదికి తేవటం కశ్మీర్ ప్రజల్లో తీవ్ర అభద్రతాభావానికి గురిచేసింది. అంతేకాదు, 35ఏ ఆధారంగా పౌరసత్వాన్ని వివాదాస్పదం చేసి జనాభాలో మెజారిటీవాదాన్ని స్థిరీకరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కశ్మీరీలు ఆందోళన చెందుతున్నా రు. దీంతో కశ్మీర్‌లలో ఆందోళన మరింత రాజుకున్నది. ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రధాన పార్టీలు రెండూ దూరంగా ఉంటామనటం ఆందోళనకరం. కశ్మీర్ లాంటి సున్నిత ప్రాంతం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న పార్టీలు రాజకీయ ప్రక్రియ నుంచి వైదొలుగటం 1950 దశకం నాటి పరిస్థితిని గుర్తుకుతెస్తున్నది. ఇప్పటికైనా కేం ద్ర ప్రభుత్వం, రాజకీయపక్షాలు కశ్మీర్ సమస్య విషయంలో ఏకాభిప్రాయంతో నడుచుకోవాల్సిన అవసరం ఉన్నది.

## లీగల్ లిటరసీ క్లబ్ ప్రారంభించిన మేజిస్ట్రేట్లు

భీమునిపట్నం : స్థానిక సీపీఎం ఎడిట్ పాఠశాల లో లీగల్ లిటరసీ క్లబ్ ను ఆరవ మెట్రోపాలిటన్ మేజి స్ట్రేట్ ఎం. ప్రమీలారాణి ఏడో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అబ్దుల్ రెహమాన్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సి.భి.ఎం బి.జి.ఎం. పాఠశాల ఛైర్మన్ పి.జి.కె. వర్మ రాజు మాట్లాడుతూ విశాఖ జిల్లాలో మూడు లీగల్ లిటసరి క్లబ్ లు ఎంపికవ గా అందులో మొదటిది సి.బి.ఎం. పాఠశాల అయినందుకు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. దీని కోసం కృషి చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఆయన అభినందించారు.

ఈ లీగల్ లిటరసీ క్లబ్ గైడ్ టీచర్ గా సిపిఎం ఎయిడెడ్ పాఠశాల గ్రేడ్ వన్ తెలుగు పండిట్ డి శ్రీను ని ఎంపిక చేయగా అందులో సభ్యులుగా తొమ్మిది పదో తరగతి విద్యార్థు లను ఎంపిక చేశారు ఆరో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎం ప్రమీల రాణి మాట్లాడుతూ ఈ లీగల్ లిటరసీ క్లబ్బును విద్యార్థు లందరూ వినియోగించుకోవాలని సమాజంలో ఉత్తమ పౌరులుగా ఉండాలని తమ ఆకాంక్ష అని తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన నాటకం నిత్యం మార్చి ఫస్ట్ తిలకించి ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం ఎయిట్ పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రధానోపా ధ్యాయులు పి విజయ కుమారి పాఠశాల యాజమాన్య ప్రతినిధి మరియు లోక్ అదాలత్ సభ్యులు పిఎస్ చందు విజన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ నారాయణ మూర్తి రాజు బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ జనార్దన్ సెక్రటరీ వెంకటేశ పాత్రుడు సీనియర్ న్యాయవాది సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఈపీడీసీఎల్ సిఎండిగా హెచ్.వై.దొర పదవీకాలం పొడిగింపు



విశాఖపట్నం: ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్‌గా హెచ్.వై.దొర పదవీకాలం మరో ఏడాదిపాటు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అజయ్‌జైన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం హెచ్.వై.దొర ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్‌గా సెప్టెంబర్ 2019 వరకు ఏపీఈపీడీసీఎల్‌కు సేవలు అందించ నున్నారు. విశాఖపట్నంలో సుమారు 25 యేళ్ళపాటు ఆయన వివిధ హోదాల్లో విధులు నిర్వహించారు. హుద్ హుద్ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం, ఈపీడీసీఎల్ పిలుపుమేరకు తమ ఇంజనీర్లు, సిబ్బందితో పాటు హుటాహుటిన ఇక్కడకు చేరుకుని అస్తవ్యస్తంగా తయారైన మాతృసంస్థ విద్యుత్ వ్యవస్థను చక్కదిద్దటానికి ఆయన అందించిన సేవలకు ప్రశంసలు అందుకున్నారు. సిఎండిగా పదవీకాలం మరో ఏడాది పాటు పెంపుపట్ల ఈపీడీసీఎల్ ఇంజనీర్లు, ఉద్యోగులు, యూనియన్లు మరియు అసోసియేషన్ల నాయకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## మట్టి విగ్రహాలను పూజించండి... పర్యావరణాన్ని పరిరక్షించండి

### సబ్బవరంలో ఉచితంగా 1000 వినాయక బొమ్మలు పంపిణీ



ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న గొంప ముత్యాలునాయుడు

సబ్బవరం: మట్టి విగ్రహాలను పూజించండి పర్యా వరణాన్ని పరిరక్షించండి అని వినాయక బిల్డింగ్ కనస్ట్రక్షన్ అధినేత గొంప ముత్యాలనాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రంలో మూడురోడ్ల కూడలిలో బుధ వారం ఉచి తంగా 1000 మట్టి వినాయక బొమ్మలతో పాటు వ్రతకల్ప పుస్త కాలు గొంప ముత్యాల నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజిం చండి, పర్యావరణాన్ని పరిరక్షించండి అన్నారు. రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలు కన్నా మట్టి విగ్రహాలు మేలు అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బవరపు నాగేంద్ర, గొర్లి పైడినాయుడు, గెడ్డం సూర్యనారాయణ, చీరమరెడ్డి, రామకృష్ణ, రాజాన నాయుడు, టి.శేఖర్, గురయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీవీయంసీ 45వ వార్డులో వినాయక మట్టి ప్రతిమల పంపిణీ



గాజువాక: జీవీయంసీ 45వ వార్డులో వార్డు వైకాపా అధ్యక్షులు గుండపు నాగేశ్వరరావు ఆద్వర్యంలో స్థానికులకు వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుండపు నాగేశ్వరరావు మాట్లాడుతూ విశాఖ పార్లమెంటు వైకాపా కన్వీనర్ యం.వి.వి.సత్యన్నారాయణ సౌజన్యంతో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసారు. లక్ష ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకోసం వినాయక మట్టి ప్రతి మలనే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారాది నారాయణరావు, సోము దల సురేష్, జాగని అప్పల నాయుడు, జె.బాబురావు, జె.శివ, గణేశ్‌మిశ్రా పాల్గొన్నారు.

## 100మీటర్ల మాస్టర్‌ప్లాన్ రోడ్డును ప్రారంభించిన మంత్రి గంటా



విశాఖపట్నం: గ్రామీణ ప్రాంతాలకు పట్టణ ప్రాంతాలకు రోడ్లు, విద్యుత్ మంచినీటి సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖా మాత్యులు గంటా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం విశాఖ రూరల్ ఎండాడలో రూ.18కోట్లతో నిర్మించి తలపెట్టిన 100మీటర్ల మాస్టర్‌ప్లాన్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. ఈ రోడ్డు 2.8 కిలోమీటర్లని బుషికొండ నుండి ఎండాడ వరకు రోడ్డు సదుపాయం కల్పించామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడా వీసీ బసంత్‌కుమార్, సెక్రటరీ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ ఇంజనీర్ కెవియన్.రవి తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### నాన్నకు ప్రేమతో...

కమ్మని పాలతో పాటు మాతృ భాషని నేర్పింది అమ్మే, అయితే
ప్రేమను, స్నేహాన్ని రంగరించి, నా మునివేళ్లను పట్టుకుని
నడిపించి, రేపటి భవిష్యత్‌ని అందించిందీ నాన్నే

ఆచార వ్యవహారాలతో పాటు, స్వేచ్ఛగా, స్వతంత్రంగా పెంచారు
నా చదువుతో పాటు, సాహితీ కిరణాల్ని జతచేసేవారు
సాహిత్యానికీ, నాటకరంగానికీ ప్రాణం ఇచ్చేదాన్ని
తను పెరిగే చెట్టులో నన్నొక కొమ్మను చేశారు

సామాజిక నియమాలతో పాటు, రేపటి భవిష్యత్‌ని ఆలోచించాలన్నారు
నాన్నా! నీవు నన్ను వదిలి వెళ్లాక కూడా
ఆ సాహిత్యం నీడలోనే నడుస్తున్నా.. సాహితీమూర్తులైనా సరే
ఈనాట అదే నీ పుత్రిక లలితా వాశిష్ట గమ్యమైనది
నా తండ్రి అందించిన బలంతోనే ఈనాడింతగా చేయగల్గుతున్నాను
కవిసమ్మేళనాలు, కథా సంకలనాలు.
అందుకే నేను వేస్తున్న ప్రతి అడుగులో
ఒక అందమైన శ్వాస తన్ను తాకాలనే వుంది

సాహితీమిత్రులంతా చేయి అందిస్తూనే వున్నారు
ఏదో ఒక రూపంలో
నీవు కోరిన విధంగా సాహితీరంగంలో ఉజ్వలిస్తూ
ఏదీ వ్యర్థం. అనర్థం కాకుండా, నా జీవితాన్ని
అర్థవంతం చేసుకుంటున్నాను
ఆ తృప్తిలోనే సాహితీ ప్రపంచంలో నేనొక
సాహితీ వ్యక్తిగా నిలబడగల్గుతున్నాను
నన్నింత దానిగా చేసిన నా తండ్రికి ప్రణామములు.

...కవితా రచన
కోకిల
సెల్ నెం: 849638486

## పంచాంగం

మాసం : భాద్రపద తిథి : చవితి సా.5.52; స్వాతి రా.తె.4.44; వ.ఉ.10.18 ల 11.54.
గురువారం 13-09 -2018

**మేషం** : ఏ విషయంలోను ఒంటెద్దు పోగడ మంచిది కాదు. మీ శ్రీమతి మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. బేకరి, పండ్ల, స్వీట్ వ్యాపారాలు జోరుగా సాగుతాయి. గృహోపకరణాలు, వాహనం అమర్చుకుంటారు.

**వృషభం** : ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. చీటికి, మాటికి ఎదుటివారిపై అసహనం ప్రదర్శిస్తారు. హోటల్, క్యాటిరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఒక వేడుకను ఘనంగా నిర్వహించటానికి యత్నాలు మొదలెడతారు. కొంత మంది మీ పలుకుబడి ద్వారా లబ్ధి పొందుతారు.

**మిధునం** : ఓర్పు, నేర్పుతో అనుకున్నది సాధిస్తారు. నూతన ప్రదేశాలు సందర్శనలు అనూకిలిస్తాయి. వృత్తుల వారు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం మంచిది. కోర్టు వ్యవహారాలు, భూ వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. ఉద్యోగస్తులకు రావలసిన క్లయింలు, అలవెన్సులు ఆలస్యంగా అందుతాయి.

**కర్కాటకం:** బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులను ఎదుర్కొంటారు. గతంలో పోల్చుకుంటే ప్రస్తుత ఆర్థికస్థితి కొంత మెరుగనిపిస్తుంది. వైద్య రంగాల వారికి గుర్తింపు, కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు.

**సింహం:** స్త్రీలకు అలంకారాలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. సంఘంలో మీ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యల శాశ్వత పరిష్కారానికి బాగా శ్రమిస్తారు. అకాల భోజనం, శారీరక శ్రమ వంటి ఇబ్బందులెదుర్కొంటారు. ఇసుక, క్వారీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వాధికారుల నుంచి వేధింపుల తప్పవు.

**కన్య:** రాజకీయ నాయకులు సభ, సమావేశాల్లో పాల్గొంటారు. మనోధైర్యంతో యత్నాలు సాగించాల్సి ఉంటుంది. ఏజెంట్లు, బ్రోకర్లు, వృత్తుల వారికి సదవకాశాలు లభిస్తాయి. బంధుమిత్రుల నుంచి ఒత్తిడి, మొహమ్మాటాలు ఎదుర్కొంటారు. ప్రముఖ ఆలయాల్లో దైవదర్శనాలు అతికష్టం మీద అనుకూలిస్తాయి.

**తుల:** ఒక స్థిరాస్తి విక్రయించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ధనవ్యయం అధికంగా ఉంటుంది. మార్కెట్ రంగాల వారు టార్కెట్లను సునాయాసంగా పూర్తి చేస్తారు. క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. మీ భావాలు, ఆలోచనలకు మంచి స్ఫూర్తి లభిస్తుంది. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్లకు చికాకులు అధికమవుతాయి.కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

**వృశ్చికం:** ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఒత్తిడి అధికం. ఆర్థిక లావాదేవీలు, కుటుంబ విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. ప్రింటింగ్ రంగాల వారికి మందకొడిగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామి సలహా మీకెంతగానో నచ్చుతుంది. పత్రిక, వార్తా సంస్థలలోని వారి ఏమరుపాటుతనం వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు.

**ధనుస్సు:** ఎంత శ్రమించినా ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటుంది. స్త్రీలకు షాపింగ్‌లోను, పనివారల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం.

## సాయిబాబా చిన్న కథలు



### 'అమృతస్య పుత్రః'

అదే నిజమైన త్యాగము. త్యాగము వలన వైరాగ్యము, వైరాగ్యము వలన యోగము" అని బోధిస్తూ, అతనిని ఆలింగనం చేసుకున్నాడు." కానీ ఆ వ్యక్తి వణికి పోతూ వున్నాడు. భయం. ఆనందం అతనిలో కలుగుతున్నది. "స్వామీ! నా పాపములు మిమ్ములను అంట కుండుగాక" అని అన్నాడు అతడు.

చైతన్యుడు అతనిని అమాయకత్వమునకు నవ్వుతూ "అమాయకుడా? ఇక్కడ నీవు, నేను ఒకటే. ఇదిగో నామమును ఉపదేశిస్తున్నాను" అని చెవిలో ఏదో నామమును పలికాడు. చైతన్యుడు పలికిన నామము ఆ వ్యక్తి హృదయాల్ని సూటిగా తాకింది. ఆ క్షణములోనే అతనిలో పరివర్తన కలిగింది. ఆనందంతో "స్వామీ! నావంటి భాగ్యశాలి ఎవరూ ఉండరు. నేను పతితుడను కాను. పావనుడను. నన్ను ఇంత కాలము అంటుకుని వున్న దేహభ్రాంతి యీ క్షణము నుండి నన్ను వీడినది. "నేను నేనే" అని తెలుసు కున్నాను. నేను అమృత పుత్రుడను" అని చైతన్యునితో పలికాడు.

### పునరపి జననం

బలిచక్రవర్తి యొక్క కుమార్తె రత్నమాల బలిచక్రవర్తిని దానము అడిగే నిమిత్తము వచ్చిన వామనమూర్తిని చూచింది. దివ్యతేజస్సుతో, ముద్దులొలుకు మోముగల ఆ వటువును చూసి "ఆహా! ఎవరీ సుందరమూర్తి! మహా తేజోవంతుడుగా ఉంటున్నాడు. సమస్త కళలు ఇతని యందు మూర్తీభవించి యున్నవి. షోడశకళలతో వెలిగిపోతున్న ఈ బాలుడే నాకు పుత్రుడుగా జన్మించి వుంటే ఎంత బాగుండేది. అంతటి అదృష్టము కలుగుట సాధ్యమా! ఆ బాలునికి ప్రేమతో పాలిచ్చి లాలించి పాలించే భాగ్యము వుండేది కదా!" అని అనేక విధములుగా భావన చేసింది. అట్లు ఊహాలోకంలో పారవశ్యముతో మునిగి వున్నప్పుడు ఆమె వామనుడు తన తండ్రికి ఏమి అడిగినాడో, తన తండ్రి ఏమి యిస్తున్నాడో, అసలు అక్కడ ఏమి జరుగుతుందో గుర్తించలేదు. కొంత సేపటికి ఆమె కన్నులు తెరచి చూచేటప్పటికి తాను చూచిన దృశ్యము సహించలేకపోయింది. తన తండ్రి తలపై వామనుడు పాదము పెట్టి అణగద్రొక్కడం జరిగింది. రత్న మాలకు పట్టరానంత కోపము వచ్చింది. చిందులు త్రొక్కుతూ "నా తండ్రి శిరస్సుపై ఒక బీద బ్రాహ్మణుడు కాలు పెట్టి పాతాళమునకు అణగద్రొక్కుటయా!" అని ఆవేశముతో లేచింది. ఆమెలోని రాక్షసత్వం పైకి ఉబికింది. వామనుని చంపాలని ప్రయత్నించింది. బలిచక్రవర్తి సమయస్ఫూర్తితో ఆమెను సమాధానపరిచాడు. ఒక నిముషంలో ప్రేమ, మరొక నిముషంలో ద్వేషం ఈ రెండు పరస్పర వైరుధ్య ఉద్వేగాలకు గురి అయింది ఆమె. వామనునికి పాలివ్వాలని ఒక కోరిక.

...సశేషం

## సంకీర్తన



# మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం




అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం అనే కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అందరూ మట్టి విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు రోటరీ క్లబ్ సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా స్దానిక పాత బస్టాండ్ నందు గల రోటరీ బస్సు సెల్టర్ వద్ద మట్టి వినాయకుని పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం అనే బ్రోచర్ విడుదలచేసి ప్రజలకు అవగాహనా కల్పించడమే కాకుండా బ్రోచర్లను స్థానిక మోటారు వెహికల్స్ కి అంటించి అవగాహనా కల్పించారు.

ఈ కార్య క్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎం.సూర్యనా రాయణ (రవి మాష్టారు)సెక్రటరీ సరమర్ల. మధుబాబు, గంటసాల.వెంకట్, కోట్ని .సత్య ప్రసాద్, కొండ.వేణు, హరిప్రసాద్, ఆరై.భాస్కర్ ప్రసాద్, దాసరి.శ్రీను మరియు జిల్లాపరిషత్ స్కూల్ విద్యార్థులు మరియు టాక్సీ యూని యన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చవితికి కిక్కిరిసిన మార్కెట్లు



రావులపాలెం: గణపతి నవరాత్రులు పుస్కరించుకొని అందంగా అలంకరించిన పందిళ్ళలో కొలువు తీరేందుకు రకరకాల గణనాధులు సిద్ధమయ్యాయి. ఆలయాలతో పాటు వివిద కూడళ్ళలో గణనాధుని నిలిపి నవరాత్రి మహోత్సవాలు జరుపుకునేందుకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు.

అన్ని పండుగల కంటే వినాయక చవితి రోజున వినాయకునికి చేసే పండుగ ప్రత్యేకమైనది. చవితి వస్తే చాలు ప్రతి గ్రామంలోను, పట్టణాల లోను, ప్రతి వీధిలోను మండపాలను ఏర్పాటు చేసి గణనాధుని విగ్రహాలు ప్రతిష్టించి ఎంతో అట్టహాసంగా 11 రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి గణపతి ఉత్సవాలను ఎంతో ఘనంగా, వైభవంగా జరుపుకోవడం ఆనవాయితి. కుటుంబ సమేతంగా పిల్లా పెద్దలతో అత్యంత భక్తి శ్రద్దలతో సాంప్రదాయ బద్దంగా జరుపుకునే పండుగ భాద్రపద శుద్ద చవితి రోజున జరుపుకునేదే వినాయక చవితి పండుగ. వివిద రూపాల్లో తయారు చేసిన వినాయకుని ప్రతిమలను మండపాలలో ప్రతిష్ఠించి శాస్త్రోక్తముగా సాంప్రదాయ బద్దంగా ఊరూరా వాడవాడలా అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పది రోజులపాటు పాల్గొని, 11 వ రోజున ఊరేగింపుగా మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో, బ్యాండు మేళాలతో, వివిధ వేషధారణల నడుమ, బాణా సంచా కాల్పులతో ఆ విగ్రహాల్ని నిమజ్జనం చేస్తారు. అదేవిధంగా నేడు చవితి పురస్కరించుకొని పూజకు కావలసిన పూజా సామాగ్రి, పత్రి కొనుగోలు దార్లతో మార్కెట్లన్నీ కిక్కిరిసిపోయాయి. దీంతో కాస్తంత ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ప్రతి ఒక్కరు అత్యంత భక్తి శ్రద్దలతో పూజించే ఆదిదేవుడు వినాయకుని చవితి పండుగ కావడంతో వారి వారి కుటుంబాల్లో పిండి వంటలతో, కొత్తబట్టలతో, మామిడి తోరణాలతో గృహాలు అందంగా ముస్తాబు చేసుకున్నారు. ప్రత్యేకంగా తయారు చేసుకున్న పాలవిల్లితో పూజా గదిని అలంకరించుకొని పూజకు సిద్దం చేసుకున్నారు. అదేవిధంగా పత్రి, పండ్లు, పూలు పూజకు కావలసిన ప్రతి వస్తువును అమ్మకం దార్ల తమ దుకాణాలలో సిద్దం చేయడంతో అటు దుకాణ దారులతో కొనుగోలు దార్లతో రింగ్‌రోడ్డు, సర్వీసు రోడ్డు, మార్కెట్ రోడ్డు జనావాసాలతో కిక్కిరిసాయి. ఈ సందర్భముగా కొనుగోలు దార్లకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం రాకుండా ఎస్సై సిహెచ్ విద్యా సాగర్ తమ సిబ్బందితో నిరంతరం పర్యవేక్షించారు.

# వైద్యవిద్యార్ధికి లయన్స్ ఎలైట్ ఆర్ధిక సహాయం



కాకినాడ : దంతవైద్య విద్యలో బిడియస్ పూర్తిచేసిన ఓలేటి శ్రీ సృజన అరవింద ఉన్నత చదువులకు అవసరమైన ఆర్ధిక సహకారాన్ని లయన్స్ ఎలైట్ క్లబ్ చెక్ రూపంలో అందజేసింది. బుధవారం ఉదయం క్లబ్ వ్యవస్థాపకులు ముంజులూరి విశ్వేశ్వరరావు కార్యాలయంలో క్లబ్ అధ్యక్షులు నండూరి సుబ్బారావు, కార్యదర్శి కటకం శ్రీనివాసులు 15వేలరూ॥ చెక్కును శ్రీ సృజన బంధువులకు అందజేసారు. రాజానగరంలోవున్న జిఎస్ఎల్ మెడికల్ కాలేజీలో బిడియస్ కోర్సును పూర్తిచేసి ఎండియస్ కోర్సును చేయాలని అందుకు అవసరమైన శిక్షణ తీసుకోవడానికి హైదరాబాద్ లోవున్న శిక్షణాకేంద్రానికి చెల్లించాల్సిన ఆర్ధిక మొత్తాన్ని క్లబ్ సభ్యుల వ్యక్తిగత ఆర్ధిక సహకారంతో పూర్తిచేయడం జరిగిందని శ్రీ ముంజులూరి విశ్వేశ్వరరావు చెప్పారు. విద్యకు క్లబ్ ఆధ్వర్యంలో అనేక ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని ఇటీవల కాజులూరు గ్రామంలో జడ్‌పి పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్ధులకు 20వేలరూ॥, అదేవిధంగా జి. వేమవరంలో జడ్‌పి పాఠశాలలో విద్యను అభ్యశించిన ఇద్దరు విద్యార్ధులకు 20వేలరూ॥ స్కాలర్‌షిప్‌లను అందజేసామని గుర్తుచేసారు. అదేవిధంగా కాజులూరు జడ్‌పి హైస్కూల్‌లో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ట్రిపుల్‌ఐటికి ఎంపికైన 35మంది విద్యార్ధిని విద్యార్థులకు సర్టిఫికెట్ ఫైల్స్‌లను బహుమతిగా అందజేసామని చెప్పారు. క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యకు కూడా సముచిత ప్రాధాన్యత కల్పించడమే తమ క్లబ్ సభ్యుల ఆశయమని చెప్పారు. ఇటీవల ఎపిఎస్‌పి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ తరగతులను నిర్వహించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో రంగాభట్ల శ్రీనివాస్, సాగర్, ముంజులూరి శ్రీనివాస్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# సత్యదేవ స్వచ్ఛంద సంస్ద ఆద్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం శ్రీ సత్యదేవ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలో మట్టి వినాయకుని విగ్రహములను సంస్ద అధ్యక్షుడు శ్రీ రేపాక.వీర్రాజు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదిలం. బెన్నబాబు, రేపాక.లీల, రేపాక.సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్ఈఓగా సాయిరామం

రావులపాలెం: ఇప్పటిరకు రావులపాలెం మండల ఎమ్ఈఓ గా కొత్తపేట ఎమ్ఈఓ హరిప్రసాద్ బాధ్యతలు నిర్వహించారు. మండల పరిధి పొడగట్లపల్లి ఓరియంటల్ స్కూలు ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్న భమిడిపాటి వివిఎస్‌సాయిరామంను మండల విద్యాశాఖాధికారిగా నియమించినట్లు హరిప్రసాద్ తెలిపారు. బుధవారం బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ మండల స్థాయిలో పాఠశాలల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని, విద్యాపరంగా మండలాన్ని ప్రధమస్థానంలో నిలిపేందుకు కృషిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఓ సాయిరామంను ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్యవర్మ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల రిసోర్స్ సిబ్బంది తదితరులు అభినందించారు.

# మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ



రావులపాలెం: స్థానిక మహాలక్ష్మి బుక్స్ & స్టేషనరీ వద్ద శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా బుధవారం మట్టి గణపతి ప్రతిమలను, వ్రతకల్పం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్యవర్మ, కర్రి నాగిరెడ్డి, ఎంపిటిసి కొండేపూడి రామకృష్ణ, మన్యం భాస్కరరావు, మల్లిడి భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 19న సత్యదేవుని హుండీల లెక్కింపు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం శ్రీ స్వామివారి తాలూకా హుండీల లెక్కింపు ది.19-9-2018 తేదీన ఉదయం 7-30 ని.లకు తెరచుటకు, సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు నిర్ణయించడమైనది. కావున భక్తులకు, గ్రామస్థులకు తెలియజేయడమైనది.

# డెంగ్యూ జ్వరము నివారణకు

## ఉచితంగా ప్రివెంటివ్ హెూమియో మందు సరఫరా



విశాఖపట్నం: జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆయుష్‌శాఖ, విశాఖపట్నం వారు నగరంలో వివిధ ప్రాంతాలలో డెంగ్యూ వ్యాధి నివారణ కొరకు ఉచితంగా ప్రివెంటివ్ హెూమియో మందు పంపిణీచేయుచున్నారు. దీనిలో భాగంగా 11వ తేదీన 30 వేల డోసులు మరియు 12వ తేదీన 18 వేల డోసులు ఆయుష్‌శాఖ నిర్వహించిన వైద్య శిబిరంలో ఉచితంగా పంపిణీ చేయడమైనది. మరియు జివిఎంసి పరిధిలోగల 72 వార్డులకు, 24 రైతు బజారులకు, 24 ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలకు మరియు 24 అన్నా క్యాంటిన్‌లకు సరఫరా నిమిత్తం జివిఎంసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ వారికి ప్రివెంటివ్ హెూమియో మందు అందచేయడమైనది. అదే విధంగా జిల్లాలో గల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేయుటకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి ప్రివెంటివ్ హెూమియో మందు అందచేయడమైనది. ఈ విధంగా మొత్తం సుమారు 974500 డోసులు ఇవ్వడమైనది. కావున ప్రజలు యావత్తు ఆయుష్ శాఖ ద్వారా డెంగ్యూ జ్వర నివారణ కొరకు పంపిణీ చేయబడుతున్న ఉచిత హెూమియో మందు తీసుకోవలసినదిగా ఆయుష్ శాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు డాక్టర్ వై శేఖర్ తెలియజేయడమైనది.

# నవంబర్ 17న కృతిమ అవయవాల అమరిక

విశాఖపట్నం: అఖిల భారతీయ అగర్వాల్ సమ్మేళన, రాజస్థానీ సాంస్కృతిక మండల్ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 17వ తేదీన దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అమర్చే శిబిరం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు చాంద్‌మల్ అగర్వాల్ తెలియజేశారు. జిల్లా పరిషత్ దరి రాజస్థాన్ సంస్కృతి మండలి భవనంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలకత్తాకు చెందిన మహావీర్ సేవా సదన్ (ఎంఎస్ఎస్), ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ (యు.జేఎఫ్), జీవీఎంసీ, రాష్ట్ర దివ్యాంగుల వృద్ధులు సంక్షేమశాఖ, ప్రేమ ఆసుపత్రి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన దివ్యాంగులు ఈ శిబిరం వినియోగించుకోవచ్చునన్నారు. కృతిమ కాళ్ళు, చేతులు ఉచితంగా అమర్చనున్నట్లు చెప్పారు. సుమారు రెండు వందలమంది దివ్యాంగులు ఈ సేవలందుకోనున్నారన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ చైర్మన్ సుమన్ ప్రకాష్ సరావ్‌గిరి, రాజస్థానీ సంస్కృంతిక మండల్ అనిల్‌కుమార్ గుజరాని, యుజేఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎన్. నాగేశ్వరరావు, బిజేందర్ కుమార్ గుప్తా, పవన్‌కుమార్, శంకర్‌లాల్ శర్మ, మధుసూదన్ ప్రసాద్ యాదుకా, తదితరులు పాల్గొని కరపత్రాలు విడుదలచేశారు.

# ఎంపీ రామ్మోహన్నాయుడు చేతుల మీదుగా

## మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



శ్రీకాకుళం: బుధవారం ఉదయం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్నాయుడు చేతుల మీదుగా వారి స్వగ్రహం వద్ద రామ సేన ఆద్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణి కార్యక్రమం జరిగింది, అనంతరం స్థానిక 7 రోడ్ల జంక్షన్‌లో తెలుగు యువత నాయకులు బస్వా నాని, దుంగ భాస్కర్‌ల ఆద్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణి జరిగింది. తరువాత 7 రోడ్స్‌లో ఉన్న అన్న కాంటీన్ పరిశీలించి అక్కడ ఫలహారం సామాన్య ప్రజానీకం, క్యాడర్‌తో పాటు చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా టీడీపీ అధ్యక్షులు చౌదరి నారాయణ మూర్తి (బాబ్జి ), నగర టీడీపీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ , నగరపార్టీ ప్రధాన కార్యదర్శి చిట్టి నాగభూషణం లిడ్కాప్ డైరక్టర్ రమణ మాదిగ, అరవల రవి జిల్లా టీడీపీ నాయకులు, యువత, రామసేన సభ్యులు పాల్గొన్నారు.

# కర్రి అప్పలస్వామి ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిమలు పూజాసామగ్రి పంపిణీ

విశాఖపట్నం : సింహాచలం 72 వార్డు పరిధి సింహాచలం మెయిన్ రోడ్డులో వినాయకచవితి పురస్కరించుకుని మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు మరియు భీమిలి ఇంచార్జి సి విజయ్ బాబు ఆదేశాలమేరకు టిడిపి నాయకుడు మరియు కో ఆపరేటివ్ బ్యాంకు ప్రెశిడెంట్ కర్రి అప్పలస్వామి 200 వందల మట్టి వినాయక ప్రతిమలు తులసి వినాయక వ్రతకల్ప పుస్తకములు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి మరియు కెమికల్స్ వల్ల నీటిలో ప్రాణులకూ ప్రాణనష్టం సంభవించకుండా ఈ మట్టి ప్రతిమలు వాడటం వలన కలుగుతుందని కనుక అందరు మట్టి గణపతకి పూజలు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గుసిడి శంకరరావు కో ఆపరేటివ్ డైరెక్టరు లోగిశ గణేష్ జన్మభూమి కమిటీ సభ్యులు నరావాల అప్పారావు ఇతరనాయకులు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత నగరంగా విశాఖ వెయ్యి మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



విశాఖపట్నం : విశాఖనగరాన్ని కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు పిలుపు నిచ్చారు. బుధవారం ఇక్కడ సింహాచలం రోడ్డులోని శ్రీనివాస్‌నగర్ సమీపంలో హిందుపౌజ్ యూత్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన వెయ్యి మట్టా వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో శ్రీనుబాబు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం నగరమంతా మట్టి వినాయక విగ్రహాలను పలువురు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి పంపిణీ చేయడం వల్ల ఈ ఏడాది పర్యావరణ పరంగా చాలా మేలు జరుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే తరహాలో ప్రతీ ఒక్కరూ కాలుష్యాన్ని నివారించి పర్యావరణం పరంగా నగరాన్ని తీర్చిదిద్దుకోవడానికి కృషిచేయాలన్నారు. సంస్థ నిర్వాహకులు పెబ్బిలి రవికుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది దళవవారీగా మట్టి వినాయక విగ్రహాలను తమ అసోషియేషన్ నుంచి పంపిణీచేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో తమ సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు.

# భక్తితో పాటు పర్యావరణ రక్షణకు ప్రాధాన్యత

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి

### క్రైస్ట్ ఆధ్వర్యంలో వినాయకుని మట్టి విగ్రహాల పంపిణీ



అమలాపురం : భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రజలు ప్రాధాన్యతను ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి పిలుపునిచ్చారు. కోస్టల్ రిసోర్స్ ఎంపవర్‌మెంట్ సర్వీస్ ట్రస్ట్(కాకినాడ) చైర్మన్ సాధనాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా వినాయకుని మట్టి విగ్రహాలను బుధవారం నాడు అమలాపురం రూరల్ మండలం పేరూరు వైజంక్షన్ వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ రసాయనిక రంగులతో కూడిన వినాయకుని విగ్రహాలను నదులలో నిమజ్జనం చేసేటప్పుడు కాలుష్యం చోటు చేసుకుని పర్యావరణానికి ప్రమాదం కలుగుతుందని చెప్పారు. మట్టితో చేసిన వినాయకున్ని పూజించడం ద్వారా ఆ సమస్యను అధిగమించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్లి శ్రీను, శేఖర్, రొక్కాల నాగేశ్వరరావు, పేరూరు ఎంపిటిసి ముత్తాబత్తుల సత్యనారాయణ, కడలి వెంకటేశ్వరరావు, వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో జగన్ పాదయాత్ర దృశ్యమాలిక











## మట్టి వినాయక ప్రతిమలనే వాడండి



గాజువాక: గణపతి మహోత్సవాలలో మట్టివినాయక ప్రతిమలనే వాడాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని గాజువాక జనసేన పార్టీ నాయకులు తిప్పలరమణారెడ్డి తెలిపారు. బుధవారం గాజువాకలో ఉచితంగా మట్టివినాయక ప్రతిమలను పంపిణీకార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్, ఫైబర్, తదితర కాలుష్యకారకాల వెదజల్లే పదార్ధాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజించవద్దని, స్వచ్ఛమైన మట్టితో చేసిన వినాయక ప్రతిమలనే పూజించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## మహాగర్జన పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం: నూతన రాజకీయ ప్రత్యామ్నాయం కోసం సెప్టెంబర్ 15న విజయవాడలో జరిగే మహాగర్జనను విజయవంతం చేయాలని ఈ రోజు జగదాంబ వద్ద గల ఎన్‌పిఆర్ భవన్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన రాజకీయ ప్రత్యామ్నాయం కోసం సి.పి.యం, సి.పి.ఐ ల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15న విజయవాడలో మహాగర్జన పేరుతో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ మహాగర్జనకు సిపిఎం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు కా॥ బృందాకరత్, సిపిఐ ప్రధాన కార్యదర్శి కా॥ సురవరం సుధాకరరెడ్డి గార్లు ముఖ్యవక్తలుగా పాల్గొంటారన్నారు. అలాగే సిపిఎం, సిపిఐ పార్టీల రాష్ట్ర కార్యదర్శులు పి.మధు, కె.రామకృష్ణ మరియు ఉభయ కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకులు, జనసేన, లోక్‌సత్తా, ఆమ్‌ఆద్మీ, వామపక్ష పార్టీల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. సి.పి.యం, సి.పి.ఐ లు జూలైలో జరిగిన విశాఖపట్టణం కార్మిక సదస్సులో కార్మిక అనుకూల విధానాలను ప్రకటించాము. వాటి అమలు కోసం పోరాడతామని, అధికారంలోకి వస్తే వాటిని అమలు చేస్తామని చెప్పాయి. రూ.18 వేలు కనీస వేతనం, పిఎఫ్, పెన్షన్, ఆరోగ్య సౌకర్యాలతో కూడిన సామాజిక భద్రత, శాశ్వత పనుల్లో కాంట్రాక్టు పద్ధతి రద్దు, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తింపు, ప్రైవేటీకరణ నిలుపుదల, కార్మిక హక్కుల పరిరక్షణ, సిపిఎస్ రద్దు, ఈపిఎస్ పెన్షన్ పెంపు మరియు ఉద్యోగ అవకాశాలు పెంపు వంటి ముఖ్యమైన అంశాలు వామపక్ష పార్టీల ప్రకటించాయన్నారు. ఇటువంటి విధానాలకు కట్టుబడి ఉన్న వామపక్ష పార్టీలు నిర్వహించే సెప్టెంబర్ 15 విజయవాడ ప్రదర్శన, బహిరంగ సభలలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు.

## ఆంధ్రవిశ్వవిద్యాలయంలో కలసి పనిచేస్తాం

### -దేశీయ సాంకేతికతను అభివృద్ధి చేయాలి -వైస్ అడ్మిరల్ జి.ఎస్ పాబి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో తాము కలసి పనిచేస్తామని వైస్ అడ్మిరల్, చీఫ్ ఆఫ్ మెటీరియల్ జి.ఎస్ పాబి అన్నారు. బుధవారం సాయంత్రం ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు సమక్షంలో ఏయూ ఆచార్యులతో ఆయన పాలక మండలి సమావేశ మందిరంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీతో తొలి దశలో తాము 10 అంశాలలో పనిచేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించారు. నెలరోజుల్లో దీనికి సంబంధించిన ప్రతిపాదలను వర్సిటీకి పంపిస్తామన్నారు. భవిష్యత్తులో వీటిని మరిన్ని విభాగాలకు విస్తరించే అవకాశం ఉందన్నారు. వర్సిటీ విభిన్న వైవిధ్యత కలిగిన అంశాలలో పరిశోధనలు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ డిఫెన్స్ ప్రాజెక్టులను ఏయూ ఆచార్యులు సమర్ధవంతంగా దశాబ్ధాలుగా నిర్వహిస్తున్నారన్నారు. నేవీతో సంయుక్తంగా కలసి పనిచేయడానికి వర్సిటీ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన దేశీయ సాంకేతికతలను అభివృద్ధి చేస్తామన్నారు.

కార్యక్రమంలో అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ మెటీరియల్ స్వామి నాథన్, ఏయూ రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు, ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, సెనేట్ సభ్యులు ఆచార్య కుమార్ రాజ, ఆచార్య పసమర్తి మల్లి కార్జున రావు, ఏయూ డిఫెన్స్ సంయుక్త కార్యక్రమాల సమన్వయకర్త ఉజ్వల్ కుమార్ ఘటక్, వర్సిటీ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైస్ అడ్మిరల్ జి.ఎస్ పాబిని సత్కరించి వర్సిటీ జ్ఞాపికను బహూకరించారు.

## రేషన్ బియ్యం సహా వాహనం సీజ్



కంచరపాలెం : అక్రమంగా పీడీ .ఎస్ .బియాన్ని తరలిస్తున్న వాహనంపై అలాగే అనధికారికంగా పీడీ .ఎస్ .బియాన్ని నిల్వ ఉంచిన ఇంటిపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదికారులు అదికారులు బుదవారం ఉదయం దాడులు నిర్వహించారు . ఇందుకు సంబందించి విజిలెన్స్ సి .ఐ మల్లికార్జునరావు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి . హెచ్ .బి కోలని రహదారి పై టాటా మేజిక్ వాహనం లో 8 వందల కేజిల పీడీ .ఎస్ .బియాన్ని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్పి డి.కొటేశ్వరావు అదేశాలతో దాడులు నిర్వహించమని అదే విదంగా తాటి చెట్ల పాలెం రైల్వే న్యూ కోలని ప్రాంతంలో ఒక ఇంట్లో అక్రమంగా పీడీ .ఎస్ .బియాన్ని నిల్వ వుంచారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి 1 .9 టన్నుల పీడీ .ఎస్ .బియాన్ని స్వాదీనం చేసుకుని బియ్యాని తరలేంచేందుకు సిద్ధం చేసిన వాహనాన్ని సీజ్ చేసి పీడీ .ఎస్ బియాన్ని తరలిస్తున్న బాల బొమ్మ రమణ , మీసాల ప్రభాకరావు , డ్రైవర్ లు వాడ బోయిన రాజు , పైడి రాజు ల పై కేసు నమోదు చేసి 2 వాహనాలను సీజ్ చేశామన్నారు . దాడుల్లో సివిల్ సప్లయ్ ఆర్ .ఐ అనిల్ , జిలాని విజిలెన్స్ సిబ్బంది పాల్గున్నారు .

కొత్త చట్టం ప్రకారం వాహనాల అనుమతులు డ్రైవర్ ల లైసెన్స్ ల రద్దు చేస్తాం

ప్రభుత్వ సంపదను అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తుసుకునే విధిగా పీడీ .ఎస్ కంట్రొల్ ఆర్డర్ అనే చట్టన్ని రూపొందించిందని విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ సి.ఐ మలికార్జునరావు పెర్కొన్నారు . పీడీ ఎస్ బియాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై కొత్త చట్టం ప్రకారం వారి వాహనాల అనుమతులు రద్దు చేయడంతో పాటుగా డ్రైవర్ లైసెన్స్ ను రద్దు చేస్తామని గుర్తు చేశారు . ఇకపై ఎవరైన ప్రభుత్వ సంపదపై అక్రమాలకు పాల్పడితే వారిపై కఠినంగా వ్యవహారిస్తామని స్పష్టం చేసారు .

# వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష



విశాఖ సిటీః బుధవారం ఉదయం విశాఖపట్నం డీఆర్ఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు రైల్వే జనరల్ మేనేజర్ ఆధ్వర్యంలో వాల్తేరు డివిజన్ పరిధిలోగల పార్లమెంట్ సభ్యులతో డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు పాల్గొని పార్లమెంటు పరిధిలో గత 4 సంవత్సరాలలో జరిగిన రైల్వే పనుల అభివృద్ధి మరియు చాలా కాలం నుండి పెండింగ్‌లో ఉన్న పనులను మంజూరు చేసి, పూర్తిచేసిన వాటికి ధన్యవాదాలు తెలుపుతూ మరియు ప్రస్తుతం జరుగుతున్న మగిలిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ అలాగే కొత్తగా మరికొన్ని ప్రతిపాదనలు రైల్వే అధికారుల ముందు ఉంచి వాటిని మంజూరు చేయాలని కోరారు.

ముఖ్యంగా రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న విశాఖపట్నం కేంద్రంగా ఇస్తామన్న రైల్వే జోన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సమావేశం నుండి పి. అశోక్‌గజపతిరాజుతో పాటు అవంతి శ్రీనివాస్, కింజరాపు రామ్మోహన నాయుడు వాకౌట్ చేశారు.

# కామన్వెల్త్‌లో గోల్డ్ మెడల్ సాధించడమే లక్ష్యం

- దక్షిణాఫ్రికాలో జరిగిన ప్రపంచ జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో
- ద్వితీయ స్థానం విజేత అనూష ...



అమరావతిః మన తెలుగు తేజం.. మైలవరం మండలం పొందుగల గ్రామానికి చెందిన దొంకెన అనూష సౌతాఫ్రికా లో జరిగిన ప్రపంచ జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో ద్వితీయ స్థానం సాధించి ఇండియాకు పేరు తెచ్చి ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింప చేసిన అనూష విజయవాడ వచ్చిన సందర్భంగా Helping Hands సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ పేదరికంతో ఉన్నప్పటికీ చాలా కష్టపడి దాతల సహాయంతో ఈ పోటీల్లో పాల్గొన్నానని తెలిపారు. దక్షిణాఫ్రికాలో జరిగిన ఈ పోటీలో మొదటి ప్లేస్ రష్యాకి , సెకండ్ ప్లేస్ తనకు వచ్చిందన్నారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే కామన్వెల్త్ క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధిస్తానని ఆశాభావం వ్యక్తంచేసింది. హెల్పింగ్ హ్యాండ్స్ రాష్ట్ర అధ్యక్షులు మరీదు శివరామకృష్ణ మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా తండ్రికి పెరాల్సిస్‌తో ఇబ్బంది పడుతున్నా, ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం లేకపోయినప్పటికీ అనూష మువ్వన్నెల జెండా ను ప్రపంచ స్థాయిలో రెపరెపలాడించడం మన దేశానికే గర్వకారణమన్నారు. ఇప్పటికైనా ఇలాంటి ఆణిముత్యాలను ప్రభుత్వం గుర్తించి అనూషకి సహాయంతో పాటు ప్రోత్సాహకాలు అందివ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో హెల్పింగ్ హ్యాండ్స్ కృష్ణా, గుంటూరు జిల్లా అధ్యక్షులు పరసా శివరామకృష్ణ ,జెస్సి ,జిల్లా ప్రధాన కార్యదర్శి వాని .నాగూర్, సిటీ అధ్యక్షుడు రూప్నాధ్ , సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు కన్నా , ఉపాధ్యక్షురాలు ప్రియా, బ్లడ్ డోనార్స్ కన్వీనర్ పవన్ ,సభ్యులు శ్రీనివాస్ ,రియాజ్ , ఉదయ్, నగర కార్యదర్శి రాజేష్ ,జనసేన నాయకులు ఉదయ్ ,యుగంధర్ ,రాఘవ, సైకిల్ క్లబ్ శ్రవణ్ కుమార్ గుప్తా ,తదతరులు పాల్గొన్నారు .

## స్పిల్‌వే ప్రారంభానికి బయలుదేరిన మంత్రులు, ఎమ్మెల్యేలు



పోలవరం స్పిల్ వే సందర్శనకు వెళ్లిన విశాఖ ప్రజాప్రతినిధులు మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ మూర్తి, వాసుపల్లి గణేష్ కుమార్, వెలగపూడి రామకృష్ణబాబు, పీ.జీ.వి. ఆర్ నాయుడు, పల్లా శ్రీనివాస్ , తదితరులు

## అంబేద్కర్ విగ్రహం చుట్టూ నిర్మించిన రైలింగ్ ప్రారంభం



పెందుర్తిః విశాఖపట్నం పెందుర్తి చిన్న ముషిడివాడలో శాంతినగర్ రామాలయం వద్ద హ్యాపీ ఇండియన్ సొసైటీ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సుమారు మూడు లక్షలు వ్యయంతో ఏర్పాటు చేసిన రైలింగ్‌ను సినీనటి రమ్యశ్రీ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం రమ్య హృదయాలయ పౌండేషన్ ఆధ్వర్యంలో సినీ నటి రమ్యశ్రీ పర్యావరణ పరిరక్షణకై తమవంతు బాధ్యతగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు, ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరిపై బాధ్యత ఉందని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సేనాపతి శంకరరావు మరియు క్రైమ్ ఎస్ ఐ జీడి బాబు పాల్గొన్నారు. ఇందులో భాగంగా భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీతో ఎట్టి పరిస్థితుల్లో వైకాపా పొత్తు లేదు

## అంబటి రాంబాబు స్పష్టీకరణ



విశాఖపట్నంః తన రాజకీయ అవసరాల కోసమే పోలవరాన్ని వాడుకుంటున్నారు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. వందల కోట్లు సంపాదించి ఎన్నికల్లో ఖర్చు పెట్టాలని చంద్రబాబు దురాలోచనని వైకాపా సీనియర్ నేత అంబటి రాంబాబు విమర్శించారు. రాష్ట్రంలో బాగోగులు చంద్రబాబుకు పట్టవు అని ఆరోపించారు చంద్రబాబు రాజకీయ ఊసరవెల్లి అని పేర్కొన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో జగన్‌తో పాటు పాల్గొన్న అంబటి రాంబాబు మధ్యాహ్న భోజన విరామ సమయంలో మీడియాతో మాట్లాడారు

చంద్రబాబుకు రాజకీయంగా నైతిక విలువలు లేవని అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. కాంగ్రెసుకు వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టిడిపి అని, అలాంటి టిడిపి కాంగ్రెస్‌తో కలిసి ఎన్నికల్లో వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆంధ్ర రాష్ట్రాన్ని అడ్డగోలుగా లూటీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, కాంగ్రెస్, టిడిపి కలయిక అనైక్యత అని అభివర్ణించారు. గతంలో బీజేపీతో కలవడం చరిత్రాత్మక అవసరమన్న చంద్రబాబు నేడు కాంగ్రెస్‌తో కలవడం చరిత్రాత్మకం అంటున్నారు. ఇది చంద్రబాబు నైజం అన్నారు అధికారం కోసం నీచ రాజకీయాలకు చంద్రబాబు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు.

# జిల్లాలో జ్వరాలు తగ్గుముఖం పట్టాయి

## రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నంః వాతావరణంలో వచ్చిన మార్పుల సందర్భంగా గత 15 రోజుల నుండి జిల్లాలో విజృంభిస్తున్న జ్వరాలు తగ్గు ముఖం పట్టాయని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సాయంత్రం నగరంలోని పలు కళాశాల విద్యార్థులతో పాత జైలు రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల నుండి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు నిర్వహించిన దోమలపై దండయాత్ర ర్యాలీని మంత్రి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారన్నారు. వీడియో కాన్ఫరెన్స్, టెలీకాన్ఫరెన్స్‌లు ద్వారా జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. తిరుపతిరావు, జిల్లా విద్య శాఖాధికారి లింగేశ్వర రెడ్డి, జిల్లా పరిషత్ సిఇఓ రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

# రాఫెల్ రావాల్సిందే..

## ఎయిర్‌ఫోర్స్ చీఫ్...

న్యూఢిల్లీ: రాఫెల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఎయిర్ చీఫ్ మార్షల్ బీరేంద్ర సింగ్ ధనోవా సమర్థించారు. రష్యా నుంచి ఎస్-400 క్షిపణ రక్షణ వ్యవస్థను కొనుగోలుపైనా ఆయన హర్షం వ్యక్తం చేశారు. సెంటర్ ఫర్ ఎయిర్ పవర్ స్టడీస్ సారథ్యంలో ఐఏఎఫ్ ఫోర్స్ స్ట్రక్చర్ - 2035 అనే అంశంపై ఇవాళ ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ధనోవా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాఫెల్ యుద్ధ విమానాలు, ఎస్400 క్షిపణి వ్యవస్థను సమకూర్చడం ద్వారా ప్రభుత్వం పొరుగుదేశాలకు దీటుగా భారత వైమానిక దళాన్ని బలోపేతం చేస్తోంది... అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో కూడా అత్యవసర సమయంలో మనం పలుమార్లు ఆయుధాలను కొనుగోలుచేసినట్లు గుర్తు చేశారు. 1983లో పాకిస్తాన్ తొలిసారి ఎఫ్-16 యుద్ధ విమానాలను కొనుగోలు చేసింది. వీటితో ఎదురయ్యే ముప్పును ఎదుర్కొనేందుకు అప్పట్లో నాలుగోతరం యుద్ధ విమానాలు లేకపోవడంతో ప్రభుత్వం సోవియట్ యూనియన్‌ను సంప్రదించింది. దీంతో సోవి యట్ నుంచి రెండు స్క్వాడ్రన్‌ల మిగ్ 23ఎమ్ఎఫ్ విమానాలను పంపారు. ఆకాశంలో ధీటుగా పోరాడగల ఈ విమానాలు సోవియట్ యూనియన్ వద్ద మాత్రమే ఉండేవి... అని ఆయన పేర్కొన్నారు. నాలుగో తరం విమానాలు అందుబాటులోకి వస్తుండగానే 1985లో ఫ్రాన్స్ నుంచి మనదేశం మరో రెండు స్క్వాడ్రన్ల (వాయుసేనా దళం) మిరాజ్ 2000 యుద్ధ విమానాలను కొనుగోలు చేసినట్టు తెలిపారు. ఆ తర్వాత పాకిస్తాన్ మరిన్ని ఎఫ్-16 విమానాల వైపు మొగ్గు చూపడంతో.. మళ్లీ సోవియట్ యూనియన్ నుంచి భారత్ మరో రెండు స్క్వాడ్రన్ల మిగ్29 విమానాలను కొనుగోలు చేసినట్టు ధనోవా గుర్తుచేశారు. ప్రభుత్వాల మధ్య అంతర్గత ఒప్పందాల (ఐజీఏ) ద్వారా రక్షణ సంపత్తిని సత్వరమే సమకూర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు.















Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com